


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 29 నవంబర్ 2025

పేజీలు 16





వారానికి మూడు రోజులతో రోగుల అవస్థలు

# 2డీ ఎకో గందరగోళం

అనంతపురం, మేజర్ న్యూస్ :

03

పరీక్ష చేసుకోవాలంటే ఇబ్బందులు పడాల్సిందే

11 గంటలకు తెరుస్తారు 12 గంటలకు మూసేస్తారు....

పర్యవేక్షణ లేని అధికారులు

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో 2 డీ ఎకో విభాగంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. వారానికి కేవలం మూడు రోజులు మాత్రమే పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో వందల సంఖ్యలో ఇబ్బందులు పడుతూ రోగులు అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో అత్యంత ఇబ్బందికరమైన పరిస్థితుల్లో 2 డీ ఎకో టెస్ట్ చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అది కూడా ఎలాంటి సమయపాలన పాటించకుండా కేవలం గంట పాటు మాత్రమే టెస్టులు నిర్వహిస్తున్న నేపథ్యంలో రోగులకు బాధలు వర్ణనాతీతంగా మారాయి. అధికారుల పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేయడంతో అక్కడి సిబ్బంది వ్యవహారం అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో కొనసాగుతోంది. ఉన్నతాధికారులు పర్యవేక్షించరు సిబ్బంది విధులలో తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నా నేపథ్యంలో రోగుల బాధలు వర్ణనాతీతంగా మారాయి.



రూ.66.95 కోట్ల అన్‌క్లెయిమ్డ్ బ్యాంకు డిపాజిట్లపై

## భారీ అవగాహన కార్యక్రమం

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా చేపట్టిన 'మీ డబ్బు - మీ హక్కు' కార్యక్రమం ద్వారా గత పదేళ్లుగా లావాదేవీలు లేని బ్యాంకు ఖాతాల నుంచి ప్రజలు తమ డబ్బును తిరిగి పొందేలా విస్తృత అవగాహన కల్పించేందుకు ఉద్యమాన్ని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ శుక్రవారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 2,88,083 లావాదేవీలు నిలిచిపోయిన ఖాతాలు ఉన్నాయని, వాటిలో 66.95 కోట్లు అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లుగా ఉన్నట్లు తెలిపారు. ఈ నిధులు సంబంధిత బ్యాంకుల హెడ్ ఆఫీసుల నుంచి ఆర్‌బీఐకి బదిలీ అయినట్లు పేర్కొన్నారు.

**జిల్లాలో అన్‌క్లెయిమ్డ్ ఖాతాలు - నగదు నిల్వలు:**

**వ్యక్తిగత ఖాతాలు..లావాదేవీలు నిలిచిన ఖాతాలు:** 2,78,380

**అన్‌క్లెయిమ్డ్ నగదు:** 61.72 కోట్లు

**వివిధ సంస్థల ఖాతాలు.. లావాదేవీలు నిలిచిన ఖాతాలు:** 9,702, **అన్‌క్లెయిమ్డ్ నగదు:** 5.23 కోట్లు డబ్బును తిరిగి పొందే విధానం అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు

మిగతా 2లో



## మహిళల విద్య కోసం జ్యోతిబాపూలే ఎనలేని కృషి

జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

**జిల్లా పరిషత్ ఆవరణంలో పూలే విగ్రహానికి నివాళులర్పించిన జిల్లా ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, అధికారులు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మహిళల విద్య కోసం , బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే ఆదర్శనీయులు అని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 135వ వర్ధంతి సందర్భంగా నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ సంబంధిత బిసి సంక్షేమ శాఖ, తదితర అధికారులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే మహారాష్ట్రలో జన్మించి భారత దేశంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. స్త్రీలకు విద్య అవసరాన్ని గుర్తించి ఆ దిశగా ఎనలేని సేవ చేసిన మహా మనిషి జ్యోతిబాపూలే అని తెలిపారు. ఆనాటి సామాజిక పరిస్థితులు నేపథ్యంలో సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహెూన్నత వ్యక్తి అన్నారు. జిల్లాలో ఇప్పటికీ కొన్ని చోట్ల

మిగతా 3లో



హెరిటేజ్ ఫుడ్స్ ద్వారా విద్యార్థులకు

## మెరుగైన వసతులు అందిస్తాం

నారా బ్రాహ్మణి

లేపాక్షి మేజర్ న్యూస్: హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కుమార్తె నారా బ్రాహ్మణి లేపాక్షి మండలంలో పర్యటించారు ఈ సందర్భంగా ఆమె హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ తరఫున పాఠశాల అభివృద్ధికై కృషి చేస్తున్నారు.. మండల కేంద్రమైన లేపాక్షి లోని నవోదయ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం 8 లక్షల రూపాయలు విలువ చేసి వేడి నీళ్ల సోలార్ ప్లాంట్ల ను అంది స్తున్నట్లు తెలిపారు, అదేవిధంగా లేపాక్షి పంచాయతీ పరిధిలో గల కుర్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల శీతలవస్థకు చేరుకోవడం చేరడంతో ఆమె 15 లక్షల రూపాయలు

మిగతా 2లో

క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని

## బలోపేతం చేయడమే ముఖ్య ఉద్దేశం.




కాంగ్రెస్ పార్టీ నాయకులు

హిందూపురం మేజర్ న్యూస్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలన్నదే అధిష్టానం లక్ష్యమని ఆ దిశగా అడుగులు వేస్తూ ముందుకు వెళుతున్నామని ఏఐసీసీ సత్య సాయి జిల్లా పరిశీలకుడు అజయ్ సింగ్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తులసి రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పార్టీ బలోపేతంపై ఆయా ప్రాంతాలలో సంస్థాగత నిర్మాణంపై చేపట్టే సమీక్ష సమావేశాలు గూర్చి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తులసి రెడ్డి,ఏఐసీసీ జిల్లా పరిశీలకుడు అజయ్ సింగ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాష్ట్రానికి దగా,మోసం,అన్యాయం జరిగిందన్నారు. ప్రాంతీయ పార్టీలైన వైఎస్ఆర్సిపి,టిడిపిలు దొందు దొందేనని ఎద్దేవ చేశారు, అంతేకాకుండా ఇరువురు రాష్ట్రానికి రాహువు, కేతువుగా మారారని ఆరోపించారు, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా,అవినీతి,అరాచకం గంజాయి డ్రగ్స్ మాఫియాగా మారిందన్నారు, ఇక ప్రస్తుత కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మించిన ఘనుడని ఆయనకు అప్పుల ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చని విమర్శించారు, ఒకటిన్నర సంవత్సరంలోనే ఏ ముఖ్య మంత్రి చేయలేనంత అప్పులు చేసి ప్రజలపై బాదుడే బాదుడన్నారు,నారా చంద్రబాబు నాయుడు పాలనలో అప్పులతో ప్రజలు ఇబ్బందులు,రైతులు కూలీలు, మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు, మద్యం పాలసీతో గ్రామ గ్రామాన, వాడవాడనా మండలాల్లో విచ్చలవిడిగా మద్యం షాపులు ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో దేశానికి రాష్ట్రానికి కాంగ్రెస్ పాలన ఎంతో అవసరమని

మిగతా 2లో

## పీజీ ఫలితాలలో యూనివర్సిటీ టాపర్స్‌గా నిలిచిన మెడికల్ కళాశాల పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు.

యూనివర్సిటీ టాపర్స్ గా నిలిచిన పీజీ విద్యార్థులకు అభినందనలు తెలిపి ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, ప్రొఫెసర్లు.



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అక్టోబర్ లో జరిగిన పీజీ పరీక్ష ఫలితాలలో మైక్రోబయాలజీ విభాగంలో డాక్టర్ డైసీ జీన్ మేరీ 72.75% మరియు ఫిజియోలజీ విభాగంలో డాక్టర్ సెల్వ కుమార్ 71% సాధించి యూనివర్సిటీ టాపర్సగా నిలిచారు. మైక్రోబయాలజీ విభాగంలో గత ఏడాది కూడా డాక్టర్ ఎల్లమ నాయుడు యూనివర్సిటీ టాపర్ గా నిలిచారు. ఫార్మాకాలజీ విభాగంలో డాక్టర్ అరుణ్ 80% సాధించి యూనివర్సిటీ ద్వితీయ స్థానంలో నిలిచారు. మొత్తం 59 మంది పరీక్షకు హాజరు కాగా 56 మంది అనగా 95% మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ విజయ%శీ% సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల కు చెందిన వైస్ ప్రిన్సిపల్ మరియు ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎస్ షారోన్ సోనియా, మైక్రో బయాలజీ విభాగాధిపతి డాక్టర్ బి.శాంతి రెడ్డి, ఫిజియోలజీ విభాగాధి పతి డాక్టర్ సరళ మరియు అన్ని విభాగాలకు చెందిన విభాగాధిపతులు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే

రాఘవేంద్ర స్వామి మూల మృత్తిక బృందావన్ ప్రతిష్టకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ చూపిస్తూ ప్రతి సమస్యను నా దృష్టికి తీసుకురావాలని బాధ్యతలకు ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, నా దృష్టికి తీసుకురావాలని ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రజా ప్రతినిధులు ప్రజా వేదికలో ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. అనంతరం డిసెంబర్ మూడో తేదీన లక్ష్మీనరసింహస్వామి స్పటిక లింగం నవ గ్రహాలు మూల మూర్తిక బృందావనం ప్రతిష్టకు ఎమ్మెల్యే సురేంద్రబాబును రాఘవేంద్ర ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.66.95 కోట్ల అన్‌క్లెయిమ్డ్ బ్యాంకు డిపాజిట్లపై భారీ అవగాహన కార్యక్రమం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉన్న వారు ఆధార్, పాన్, పాస్‌పోర్ట్ ఫోటోతో సమీప బ్యాంకు శాఖను సంప్రదించి ఈ-కేవైసీ పూర్తి చేయాలనీ, బ్యాంకు ఖాతాలు పునరుద్ధరించబడిన తర్వాత, ఆర్‌బీఐతో పరస్పర ధృవీకరణ ప్రక్రియ అనంతరం సంబంధిత వ్యక్తుల ఖాతాల్లోకి డబ్బు జమ అవుతుందన్నారు. ఖాతాదారుడు మరణించిన సందర్భంలో వారసులు డెత్ సర్టిఫికేట్, కుటుంబ సభ్యుల అంగీకార పత్రంతో పాటు బ్యాంకు కోరిన అవసరమైన ఇతర ఆధారాలను సమర్పిస్తే, అన్‌క్లెయిమ్డ్ నగదును పొందవచ్చునన్నారు. కార్యక్రమంపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం రమణకుమార్, సిపిఓ విజయకుమార్ పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతో ఎలాంటి రోగాలు దరి చేరవని, ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని డిఎల్డిఓపి విజయలక్ష్మి, వజ్రకరూర్ ఎంపీడీవో శివాజీ రెడ్డి తెలిపారు. మండలంలోని కొనకొండ్ల గ్రామంలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉరవకొండ డివిజన్ మలేరియా సభ్యులు అధికారి బత్తుల బి కోదండరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ ఇంటింటిని సందర్శించి ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో మురికినీటి నిల్వలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదారం లేకుండా పరిశుభ్రత పాటించాలని తెలిపారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు ప్రభుత్వం ముదిరించిన కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రచార పత్రాలను పంపిణీ చేశారు. మలేరియా సిబ్బంది చేత మురికి కాలువల్లో అబ్బెట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. మొలతిన్ డబ్ల్యూ డిపి 25 శాతం మందును ఇళ్లలో స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందిరమ్మ, హెల్త్ అసిస్టెంట్లు బి. నాగరాజు, సంపత్ కుమార్, ఏఎన్ఎం పద్మావతి, ఎం ఎల్ హెచ్ పి లు లక్ష్మీకాంతమ్మ, శ్రావణి పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే ప్రత్యేక రైళ్లు డిసెంబర్ వరకు పొడిగింపు..

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు ప్రత్యేక రైలుసర్వీసులను ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని డిసెంబర్ వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సాంభల్పూర్ నుంచి ఈరోడ్ వెళ్ళే నంబర్ 08311 ప్రత్యేక రైలుసర్వీసులను డిసెంబర్ 31 వరకు, ఈరోడ్ నుంచి సాంభల్పూర్ వెళ్ళే నంబర్ 08312 రైలును జనవరి 02 వరకు, విశాఖ నుంచి తిరుపతి వెళ్ళే నంబర్ 08583 రైలును డిసెంబర్ 30 వరకు, తిరుపతి నుంచి విశాఖ వెళ్ళే నంబర్ 08584 రైలును డిసెంబర్ 30 వరకు, విశాఖ నుంచి తిరుపతి వెళ్ళే మరో సర్వీసు నంబర్ 08547 రైలును డిసెంబర్ 31 వరకు, తిరుపతి నుంచి విశాఖ వెళ్ళే నంబర్ 08548 రైలును జనవరి 01 వరకు, విశాఖ నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 08579 రైలును డిసెంబర్ 26 వరకు, చర్లపల్లి నుంచి విశాఖ వెళ్ళే నంబర్ 08580 రైలును డిసెంబర్ 27 వరకు, విశాఖ నుంచి బెంగళూరు వెళ్ళే నంబర్ 08581 రైలును డిసెంబర్ 28 వరకు, బెంగళూరు నుంచి విశాఖ వెళ్ళే నంబర్ 08582 రైలును డిసెంబర్ 29 వరకు, భువనేశ్వర్ నుంచి యశ్వంతపూర్ వెళ్ళే నంబర్ 02811 రైలును డిసెంబర్ 27 వరకు, యశ్వంతపూర్ నుంచి భువనేశ్వర్ వెళ్ళే నంబర్ 02812 రైలును డిసెంబర్ 29 వరకు, షోలాపూర్ నుంచి అనకాపల్లి వెళ్ళే నంబర్ 01477 రైలును డిసెంబర్ 26 వరకు, అనకాపల్లి నుంచి షోలాపూర్ వెళ్ళే నంబర్ 01478 రైలును డిసెంబర్ 27 వరకు,షాలిమార్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్ళే నంబర్ 02841 రైలును డిసెంబర్ 29 వరకు, చెన్నై సెంట్రల్ నుంచి షాలిమార్ వెళ్ళే నంబర్ 02842 రైలు సర్వీసును డిసెంబర్ 31 వరకు పొడిగించామన్నారు.

## మంత్రి నారా లోకేష్ చే ప్రశంసలు పొందిన ఉపాధ్యాయురాలు కౌసల్య ని ఘనంగా సన్మానించిన ఎస్‌టియు నాయకులు



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** శుక్రవారం న అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలం కేంద్రంలో పైదొడ్డి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ టీచర్ గా పనిచేస్తున్న బుకేరామిరెడ్డిపల్లి కౌసల్య వివిధ బోధనాపద్ధతులు ఉపయోగించి సామెతలు, సూక్తులతో పాఠాలు, అనే విధానాలలో విద్యార్థులకు ఇంగ్లీష్, మ్యాథ్స్ సులువుగా నేర్పించడం పట్ల మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియాలో ఎక్స్ వేదికగా ప్రశంసల జల్లు కురిపించారు. ఈ సమాచారం మేరకు కౌసల్య, గంగాధర్, నిజిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, ఎస్‌టియు నాయకులు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజ నేయులు, రాష్ట్ర కౌన్సిలర్ జి.రంగనాథ్,జిల్లా కార్యదర్శి జి.మల్లికార్జున, గుమ్మగట్ట మండల ఎస్‌టియు నాయకులు జె.రవి కుమార్, చిత్రయ్య, వన్నూరుస్వామి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు క్రీడా పోటీల ఆహ్వానం

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో బొమ్మనహాల్ మండల విద్యాశాఖ పర్యవేక్షణలో మండలములోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు క్రికెట్, త్రో బాల్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని బొమ్మనహాల్ మండల విద్యాధికారులు మల్లికార్జున, వీరన్న తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉద్దేహాల్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారం ఉదయం 10గంటలకు పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి బొమ్మనహాల్ మండల వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పత్రికా విలేఖరులు, మాజీ క్రీడాకారులు, అన్ని ఉపాధ్యాయ యూనియన్ ప్రతినిధులు, మండల వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని సోదరీమణులు అందరికీ పేరు పేరునా ఇదే మా ఆహ్వానం అన్నారు. ప్రతి ఒక్కరు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే ముఖ్య ఉద్దేశం..

▸▸ మొదటి పేజీ తరువాయి

దీన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్ కాంగ్రెస్ పార్టీని పటిష్టత చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.దేశంలో ఎంత ఘన చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ కుల మత పార్టీలు లకు అతీతంగా అభి వృద్ధి చేస్తుందన్నారు. ప్రధానంగా బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టి ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఇనైతుల్లా, మాజీ మాజీ ఎమ్మెల్యేలు సుధాకర్, కమలమ్మ ,హిందూపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కిపాయతుల్లా పాల్గొన్నారు.

## ప్రజా వేదికలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

జ్యోతిరావు పూలే ఆశయాలను కృషి చేద్దాం - ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కలిసి కృషి చేద్దామని ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. పట్టణంలోని ప్రజా వేదికలో జ్యోతిరావు పూలే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణగారి వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని ఎమ్మెల్యే సురేంద్రబాబు పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే సంఘసంస్కర్త, విద్యావేత్త సామాజిక విప్లవకారుడు ఇలా ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. అనంతరం జ్యోతిరావు పూలే చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి వర్ధంతి ఎమ్మెల్యే సురేంద్రబాబు జరుపుకున్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

పిల్లల చదువు ఊరికి వచ్చి పోతులమ్మ అంటే అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బోరంపల్లి వద్ద మానిరేవు గ్రామానికి చెందిన సల్లప్ప, మానిరేవు గ్రామానికి చెందిన సురేష్ ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు సల్లప్ప, సురేష్ కుటుంబాలకు 25వేల రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ... ప్రమాదవశాత్తు నిరుపేద కుటుంబాలకు సంబంధించిన సల్లప్ప సురేష్ మరణించడం బాధాకరమని, వారి పిల్లల చదువులకు నేను అండగా ఉంటానని వారి చదువులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు భరోసాని ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలపై మహిళలకు అవగాహన

ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** చట్టాలతో పాటు సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలపై మహిళలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు తెలిపారు. మండల పరిధిలోని బూదగవిలో శుక్రవారం మహిళలను సమావేశపరిచి వారికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల నిఘా ఉంచాలని, ఏటీఎం మోసాలు, శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి దాని ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం లాంటివి ప్రమాదకరమని తమ పిల్లలకు తెలియజేయాలన్నారు. సచివాలయ మహిళా పోలీస్ రాజేశ్వరి బాల్య వివాహాలు నేరమని, అలాంటి చర్యలు చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించారు. తమ పిల్లలను డ్రగ్స్ కు అలవాటు పడకుండా, చదువుపై దృష్టి పెట్టేలా అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిత్రగుడి చిరంజీవి, సచివాలయ సిబ్బంది, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## హెరిటేజ్ ఫుడ్స్ ద్వారా విద్యార్థులకు మెరుగైన వసతులు అందిస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి

విలువ చేసే స్కూల్ బిల్డింగ్ రిపేరీలు, పెయింటి, కాంపౌండ్ వాల్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి మెరుగైన వసతులలో చదువుకోవాలని హెరిటేజ్ ఫుడ్స్ ద్వారా నగదు వెచ్చించి పాఠశాల అభివృద్ధి కై కృషి చేస్తున్నామన్నారు , ఈ సందర్భంగా ఎంఈఓ లు నారా బ్రాహ్మణికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ1 నాగరాజు, ఎంఈఓ 2 కులాయప్ప పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన వీరన్నపల్లి స్కూల్ విద్యార్థులు



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** మండలం వీరన్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి తెలియజేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న చిన్న ఒడుగూరు చెందిన టిడిపి నాయకుడు దివాకర్ రెడ్డి పాఠశాలకు వెళ్లి విద్యా ర్థులకు శుభాకాంక్షలు తెలియజేసి స్పోర్ట్స్ షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమూల్య మృతిలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి!!

**రూ.50 లక్షల నగదు 50 తులాల బంగారం తీసుకున్నప్పటికీ ఆగని డిప్యూటీ తాసిల్దార్ రవికుమార్ వరకట్న వేధింపులు!!**

**వరకట్నం, వేధింపులు, వ్యవస్థ లో అమూల్య,లాంటి మహిళలు ఎన్నిసార్లు ప్రాణాలు కోల్పోవాలి?**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం శారదానగర్‌లో చోటుచేసుకున్న అమూల్య,శిశువు మరణాలు రాష్ట్రాన్ని మళ్లీ వరకట్న బాధల దిశగా, ఆలోచింపజేస్తున్నాయి. గురువారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో స్థానిక పోలీసులు ప్రారంభ విచారణలో తల్లి అమూల్య తన కుమారుడిని గొంతుకోసి హత్య చేసి, అనంతరం ఉరివేసుకుని చనిపోయినట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. భర్త రవికుమార్ ఇంటికి చేరుకునేసరికి ,,లోపల నుండి తలుపు మూసి ఉండడంతో, పొరుగువారి సాయంతో తెరిచి చూసినపుడు ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. వెంటనే వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**వివాహం!!ఆకాంక్షలు!! అంతమైంది ఒక కుటుంబం!!**

కర్నూలు కు చెందిన రవికుమార్ గ్రూప్,2లో ఎంపికై అనంతపురం జిల్లా రామగిరిలో డిప్యూటీ తాసిల్దారుగా సేవలందిస్తున్నారు. ఐదేళ్ల క్రితం అమూల్యతో వివాహమైంది. అమ్మమ్మ,నాన్నమ్మ ఆరోపణల ప్రకారం, వివాహ సమయంలో 50 తులాల బంగారం, 50 లక్షలు నగదు వరకట్నంగా ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతపురం శారదానగర్‌లో నివాసం, అదనంగా అమూల్య పేరుతో జేఎన్టీయూ, సమీపంలో ఉన్న స్థలంపై ఇల్లు నిర్మాణం విషయంలో వివాదాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అమూల్య తల్లిదండ్రుల ఆరోపణల ప్రకారం, గత కొంతకాలంగా దంపతుల మధ్య కలహాలు, వేధింపులు పెరిగాయని,ఇవన్నీ దర్యాప్తులో పోలీసుల పరిశీలనలో ఉన్నాయి. రవికుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొనగా, పోలీసులు ఆయన కోసం గాలింపు కొనసాగిస్తున్నారు. సమాజం సమాధానం చెప్పాల్సిన బాధ్యత!! వరకట్నం నిజంగానే ఆచారం ,,నా? లేదా వ్యవస్థ అంగీకరించిన నేరమా? బంగారం, డబ్బుతో జీవితాలు కొనుగోలు చేసినట్లు భావించే మనసులు ఎప్పుడు మారతాయి? సమస్యల్ని చెబితే ,పరువు చెడుతుందనే,, భయంతో అమ్మాయిలు ఎన్నిసార్లు ఇలాగే మౌనంగా చనిపోవాలి? అమూల్య సంఘటన కేవలం ఒక ఇంటి విషాదం కాదు, ప్రతి అమ్మాయి అమ్మానాన్నలకి మళ్లీ అలారం. వరకట్నం చట్టం అమలు,పుస్తకాల్లోనా? నేలమీదా? దేశంలో వరకట్న నిషేధ చట్టం కఠినంగా ఉన్నా, ఆచరణలో మాత్రం అనేక కేసులు, ఎఫ్ఐఆర్ గా, మారదే.వేధింపులు మొదలయ్యాకే కాదు, వివాహ ఒప్పందం మొదలుచేసే, సమయంలోనే వరకట్నం చట్టపరమైన నేరమని గ్రహించాలి. పోలీసులు ఈ కేసును పూర్తి స్థాయిలో విచారిస్తామని తెలిపిన నేపథ్యంలో, నిజం ఏమిటో దర్యాప్తు తేలాలి.. అయితే జీవాలు తిరిగి రావు. బంగారం ఇవ్వడమే ప్రేమా? డబ్బు తీసుకోవడమే గౌరవమా?ప్రాణం కన్నా పెద్దది ఏ వరకట్నం?ఇంటి ఆనందం చర్చలలో కాదు,అంతరంగ అర్థంలో ఉంటుంది.అమూల్య, అమాయక చిన్నారి.. మీరు కోల్పోయినది ఇద్దరే కాదు.. సమాజం విలువలను గుర్తు చేసే రెండు ప్రశ్నార్థకాలు. నిశ్శబ్దంగా ఏప్రశ్నకు సమాధానం అడుగుతూ...

# రక్తదానం చేద్దాం.. ప్రాణదాతలు అవుదాం...




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం నందు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి సాకే రాజా తన జన్మదినాన్ని పురస్కరించుకుని స్వచ్ఛంద రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ మాట్లాడుతూ.. స్వచ్ఛంద రక్తదానం లో యువత ముందుకు రావాలని తమ పుట్టినరోజులు సమయాలలో తమ బంధు, మిత్రుల పుట్టినరోజు సందర్భంగా ఇలా స్వచ్ఛంద రక్తదానం చేసి మరో ముగ్గురికి ప్రాణదాతలు అయ్యే అవకాశాన్ని పొందాలని. శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా సాకే రాజ స్వచ్ఛంద రక్తదానం చేసినందుకు గాను ప్రత్యేకంగా అభినందనలు, జన్మదిన శుభాకాంక్షలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి కే మహేంద్ర, కీర్తి, కే .దివ్య తేజ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు జె.బాలాజీ, టెక్నీషియన్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల విద్య కోసం జ్యోతిబాపూలే ఎనలేని కృషి

▸▸ మొదటి పేజీ తరువాయి

బాల్య వివాహాలు జరుగుతున్నాయని, జ్యోతిబా పూలే ఇచ్చిన ఆశయాలను, ఆదర్శాలను ప్రజలందరూ అర్థం చేసుకొని, జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా, మహిళా విద్యపై దృష్టి సారించి అందరినీ విద్యావంతులను చేయాలని వారు కోరారు. భారతదేశ చరిత్రలో సామాజిక సంస్కరణలకు జ్యోతిబాపూలే ఆధ్యుడని తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాలు కూడా ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందాలని అందరి సమానత్వం కోసం కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సాధికార అధికారిణి ఖుష్బూ కొఠారి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, బి.సి. సంక్షేమ శాఖ ఏబిసిడబ్ల్యూఓలు , వార్డెన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 2 డీ ఎకో గందరగోళం

▸▸ మొదటి పేజీ తరువాయి

**వారానికి మూడు రోజులు మాత్రమే...**



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఏకైక ప్రభుత్వ వైద్య విద్య ఆసుపత్రి జిల్లా కేంద్రంలో ఉంది. ఇక్కడ ఉమ్మడి జిల్లాతో పాటుగా సరిహద్దు ప్రాంతాలకు సంబంధించిన జిల్లాలకు చెందిన ప్రజలు కూడా పరీక్షల నిమిత్తం వస్తుంటారు. అయితే నేమి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 2 డీ ఎకో సేవలు మాత్రం కేవలం వారానికి మూడు రోజులు మాత్రమే నిర్వహిస్తున్నారు. వాటిలోనూ సోమవారం, గురువారం, శనివారం నిర్వహిస్తున్నగా వాటి వల్ల రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కేవలం గంటల సమయంలోనే వందల సంఖ్యలో వస్తున్న రోగుల తాకిడికి ఆసుపత్రి ప్రాంగణంలోని 2 డీ ఎకో విభాగంలో గంధర గోలమైన పరిస్థితి నెలకొని ఉంది. దానిని కట్టడి చేసేందుకు వారం రోజులపాటు ప్రతిరోజు నిర్వహించాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. వాటిలోనూ సిబ్బంది ఏ ఒక్కరు సెలవు పెట్టిన ఆరోజు మొత్తం విభాగాన్నే బంద్ చేసే పరిస్థితి నెలకొంది. చెప్పా పెట్టకుండా అధికారులు కనీసం బాధ్యతలు కూడా తీసుకోలేని పరిస్థితి నెలకొంది. ఆసుపత్రి ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు తప్పనిసరిగా విధులలో ఉండాల్సిన సిబ్బంది కేవలం 11 గంటలకు చికిత్సలను మొదలుపెట్టి 12 గంటల వరకు మాత్రమే వాటిని అందుబాటులోకి తీసుకువస్తున్నారు. వీటివల్ల రోగులకు అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాలకు సంబంధించిన అడ్మిషన్ లో ఉన్న రోగులతో పాటుగా ఓపి లో చూయించుకున్న రోగులు కూడా వస్తున్న నేపథ్యంలో రోగులకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. తగిన చొరవ చూపి అధికార యంత్రాంగం వారం రోజుల పాటు ఈ 2 డీ ఎకో సేవలను కొనసాగించాలని కోరుతున్నారు. **పర్యవేక్షణ గాలికొదిలేశరు.. :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసిన నేపథ్యంలో ఆయా విభాగాలలో సిబ్బంది వైద్యులు ఉన్నారా లేదా అనే కనీస అవగాహన కూడా ఉన్నతాధికారులకు ఏమాత్రం లేకుండా పోయింది. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సిబ్బంది వస్తున్నారా లేదా అనే అవగాహన కూడా ఉన్నతాధికారులకు లేకపోయింది. కేవలం కార్యాలయాలకి వారు మాత్రమే వారు పరిమితమవుతున్నారనే పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏసీ గదులలో సేద తీరుతూ ఆసుపత్రిని పూర్తిగా గాలికి వదిలేసారని దీంతో సిబ్బంది వైద్యులు అందుబాటులో లేక రోగులు రోజురోజుకు దుర్భరమైన పరిస్థితిని ఎదుర్కోవాల్సిన దౌర్భాగ్యం నెలకొంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక రాష్ట్రంలోని వైద్యశాలల పరిస్థితి చెప్పనవసరం లేదు.

# పాఠశాల ముందే కంపు కొడుతున్న దుర్వాసన



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాలు మండలం కలవల్లి గ్రామం పాఠశాల ముందే చెత్తాచెదరం, మురికి నీరు దుర్వాసన కంపుకొడుతున్న పట్టించుకోనె నాధుడే కరువయ్యారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఇక్కడ పాటించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాఠశాల ముందు ఉన్న చెత్తాచెదరం తొలగించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# రాష్ట్రస్థాయి పోటీలకు బెలుగుప్ప విద్యార్థి




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరవ తరగతి చదువుతున్న భార్గవ్ రామ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ – 14 బేస్బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 29 నుండి డిసెంబర్ ఒకటవ తేదీ వరకు చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటాడని ఈ నెల 19వ తేదీన జిల్లా స్థాయి పోటీలు జిల్లా ఆర్డిటి నందు పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పిడి గోపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, కమిటీ చైర్మన్ రుద్రయ్య మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

# దళిత సంఘాల ఆధ్వర్యంలో కులాంతర ప్రేమ వివాహం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రేమించుకుని.. పెద్దలు అంగీకారంతో పెళ్లి చేసుకుందామంటే.. .కులాలు వేరు కావడంతో .. మేజర్లైన యువతి,యువకుడు జిల్లా దళిత సంఘాలను ఆశ్రయించడంతో.. శుక్రవారం వారు నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కులాంతర ప్రేమ వివాహం జరిపించారు.ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ నితిన్, శ్రావణిలు ఇద్దరు మేజర్లని..ఒకరినొకరు ప్రేమించుకున్నారని..ఇద్దరివి వేర్వేరు కులాలు కావడంతో..పెద్దలు అంగీకరించరని..భావించి.. తమను ఆశ్రయించడంతో అంబేద్కర్ విగ్రహం వద్ద వివాహం జరిపించామని తెలిపారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ఇస్తున్న ప్రోత్సాహ నగదును పెంచి. వెంటనే మంజూరు చేయాలని, ఆ జంటలకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మెంబర్ యల్లన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామి, యువసేన జిల్లా అధ్యక్షుడు బాణాసు శీను, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బంగి ఓబులపతి, నాగభూషణం. చిన్న ఆంజనేయులు, దురదకుంట తిమ్మరాజు, రంగాపురం పుల్లప్ప, రామాంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

# అన్ని జాగ్రత్తలు పాటిస్తూ స్కూల్ బస్సులను నడపవలెను



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ స్కూలు బస్సుల యజమానులు డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు పాటిస్తూ నడపాలని గుంతకల్ ఆర్టీవో రాజబాబు పేర్కొన్నారు. గుంతకల్లు పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల బస్సులను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రైవేట్ స్కూలు బస్సులు కాంటాక్ట్ క్యారేజీలు స్టేజ్ క్యారేజీల యందు ఎమర్జెన్సీ ఎగ్జిట్ లను ఎప్పటికప్పుడు బస్సు యజమానులు తనకి చేయవలెనని తెలిపారు. అగ్ని ప్రమాదము జరిగే సందర్భంలో డ్రైవర్లు వెంటనే స్పందించి అగ్నిమాపక నియంత్రణ పరికరాలను ఉపయోగించి మంటలను ఆర్పే ప్రయత్నం చేయవలెనని, ప్రయాణికులు లేదా బస్సులో ప్రయాణించే విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వవలెను ముఖ్యంగా విద్యార్థులను తీసుకొని వెళ్ళు బస్సు డ్రైవర్లు అత్యంత అప్రమత్తతతో ఉండవలెనని అన్నారు. విద్యార్థుల భద్రత పరంగా ఎటువంటి లోపములు కనిపించినప్పటికీ ఆ బస్సులను సీజ్ చేయడం, ఆపరాధ రుసుం విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్, త్రో బాల్ పోటీలకు ఉపాధ్యాయులకుఎంపిక

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అమరావతి ఉత్తర్వులు మేరకు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 29, 30వ తేదీలలో బెలుగుప్ప మండల పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ క్రికెట్ (పురుషులకు) మరియు త్రో బాల్ (మహిళలకు) జట్ల ఎంపికలు నిర్వహించబడును. పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ జట్టు ఎంపికలు ఎర్రగుడి గ్రామం నందు, మహిళా ఉపాధ్యాయునిలకు త్రో బాల్ జట్టు ఎంపికలు బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించబడును. కావున ఆసక్తి ఉన్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులందరూ ఈ నెల 29వ తేదీ ఉదయం హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుత్తి ఉప విద్యాశాఖ అధికారి పాటిల్ మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ, కె గోపాల్ రెడ్డి పిడి తెలిపారు.

## జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జ్యోతిబా పూలేకు నివాళి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మహాత్మజ్యోతిబా పూలే 135వ వర్ధంతిని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా పరిషత్ ఆవరణంలోని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవరణంలో ఉన్న జ్యోతిబా పూలే, సావిత్రి బాయిా పూలే విగ్రహాలకు బిసి సంక్షేమ శాఖ డిడి కుష్బు కొఠారి, బిసి కార్పొరేషన్ ఈడి జి.రామసుబ్బారెడ్డి, ఏబీసీడబ్ల్యూవోలు సుబాషిణి, రంగమ్మ, మస్తాన్, జిల్లాలోని వార్డెన్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అశ్వర్థ, నాగమణి, వార్డెన్లు మారుతీప్రసాద్, రాజశేఖర్ నాయుడుతో పాటు జిల్లాలోని పలువురు వార్డెన్లు, జిల్లా కార్యాలయ ఉద్యోగులు, బిసి స్టడీ సర్కిల్ కార్యాలయ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి.డి కుష్బు కొఠారి మాట్లాడుతూ జ్యోతిబా పూలే మహిళలందరు చదువుకోవాలని, సామాజిక అసమానతలు తొలగిపోవాలని.. ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

## నేడు ఆంజనేయ స్వామిని దర్శించుకుంటున్న మెట్టు

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామం ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం ఆంజనేయ స్వామిని దర్శించుకోవడానికి రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి శనివారం దర్శించుకోవడానికి వస్తున్నారని బొమ్మనహాళ్ మండల కన్వీనర్ ఆర్ రామాంజనేయులు తెలిపారు.

## ఆర్ఎంపి వైద్యుల సర్టిఫికెట్లను పరిశీలించిన వైద్యాధికారిణి



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండల కేంద్రం నందు శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆర్ ఎంపీలకు వైద్యాధికారిణి నిఖితా ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆర్ ఎంపీలు ఇష్టా రాజ్యాంగ చికిత్స చేస్తున్నారని, మీరు మీ పరిమితికి మించి రోగులకు సెలైన్ బాటిల్స్, ఎక్కువ మోతాదులో మందులు ఇస్తూ ఉన్నారన్నారు. మీరు మీ పరిమితికి మించి రోగులకు వైద్యం అందిస్తే మీపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ల్యాబ్ టెస్ట్ లు నిర్వహించేవారు సర్టిఫికెట్ కచ్చితంగా ఉండాలని చెప్పారు. సర్టిఫికెట్ లను పరిశీలించిన పిదప 12మంది ఆర్ఎంపి వైద్యులకు మాత్రమే సర్టిఫికెట్ లు ఉన్నాయని సర్టిఫికెట్ లేని వాళ్ళు రెండు రోజుల వ్యవధిలో హాజరై సర్టిఫికెట్లు చూపించాలని అన్నారు. ఈ సమావేశానికి 26మంది ఆర్ యం.పిలు మాత్రమే హాజరు అయ్యారని, మిగిలిన వారు కూడ సర్టిఫికెట్లు ఇస్తే వాళ్ళ పరిధిలో మాత్రమే చికిత్స చేయాలని చెప్పారు. ఇప్పుడున్న ఆర్ఎంపీలకు కూడా సర్టిఫికెట్లు రెన్యువల్ చేయించుకోలేదని వాటిని రెన్యువల్ చేయించుకొని రెండు రోజులలో నాకు తెచ్చి ఇవ్వాలని అన్నారు. ఇవ్వని పక్షంలో చికిత్స చేయుటకు అనర్హులుగా గుర్తించి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆర్ఎంపీ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ బాలస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్



**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నూతనంగా ఎన్నికైన అనంత పురం మున్సిపల్ కార్పొరేషన్ వార్డు సచివాలయ ఉద్యోగుల కమిటీ శుక్రవారం నగర కమిషనర్ బాలస్వామి, ఉప కమిషనర్ పావని ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ వీర నారప్ప, ప్రధాన కార్యదర్శి వినయ్, ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్, కోశాధికారి ముత్యాలప్ప, అసోసియేట్ ప్రెసిడెంట్ జ్యోతి, ఈసీ సభ్యులు హరినాథ్ రెడ్డి శ్రీనాథ్ ప్రశాంత్ అనిల్, మృదుల పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల అరాచక పాలనలో
# అన్నదాతకు అడుగడుగునా అవస్థలు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనలో అడుగడుగునా అవస్థలు ఎదుర్కొన్న అన్నదాతల్లో ఈ రోజు ఆనందం వెలుగు చూస్తుంది అని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు మండల పరిధిలో టి వీరాపురం గ్రామంలో శుక్రవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు పాలనలో రైతులకు 2014 19 మధ్యకాలంలో ఇచ్చిన రాయితీలు మళ్ళీ పునరుద్ధరింపబడతా ఉన్నాయి ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనలో అడుగడుగునా అవస్థలు ఎదుర్కొన్న రైతన్నలకు పూర్వవైభవం జరుగుతుందని గ్రామంలో ప్రతి రైతన్న ఇంటింటికి తిరిగి రైతన్నల యోగక్షమని అడిగి తెలుసుకున్నారు ప్రతి రైతు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత మాకు ఏది లోటుండదని ఆయనపై మాకెంతో నమ్మకం ఉందని ఎన్డీఏ



ప్రభుత్వం ఎన్నడూ రైతన్నకు అండగా ఉంటుందని వాళ్లు చెప్పడం జరిగిందన్నారు అధికారులందరూ రైతులకు దగ్గరగా ఉండి సేవ చేయాలనే అధికారులకు ఆయన సూచించారు కు నియోజకవర్గంలో రెండు విడుదలుగా ఒక్కో రైతుకు మూడు వేలు చొప్పున రెండు విడుదలకు 14 వేల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు నియోజకవర్గ పరిధిలో 42,534 మంది రైతులకు 58 కోట్ల రూపాయలు ఇప్పటిదాకా రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎంఆర్ఎఫ్ హనుమంతు వ్యవసాయ అధికారులు అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు కాటా వెంకటేష్ లో కదరంపల్లి సోమశేఖర్ జుంజురాంపల్లి వీరేష్ తెలుగుదేశం పార్టీ సర్పంచులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాలికలకు భరోసా ఇస్తే వారు దేన్నైనా సాధించగలరు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికల రక్షణ, విద్య మరియు చట్టపరమైన అవగాహనపై 16 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం మండలంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలలో బాలికల చట్టాలు వారికున్న అవకాశాలపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణ కుమారి ఆదేశాల మేరకు సిడిపిఓ డాక్టర్ బిఆర్ శ్రీదేవి అధ్యక్షత, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్యవివాహాల నష్టాలు మరియు చట్టపరమైన పరిణామాలపై అధికారులు నాయకులు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ప్రతి బాలికలో చట్టాలు, రక్షణ వ్యవస్థలు మరియు హక్కులపై చైతన్యం పెంచడం మా ధ్యేయం. బాల్యవివాహాలను నిర్మూలించాలంటే ముందుగా బాలికలే అవగాహనతో ముందుకు రావాలి. మీరు సురక్షితంగా ఉండటం మాత్రమే కాదు, మీ చుట్టూ ఉన్న వారిని కూడా రక్షించగల శక్తి మీలో ఉండాలని కలెక్టర్ లక్ష్యం అనంతపురాన్ని బాల్యవివాహాలు లేని జిల్లాగా రూపొందించడం. దీనికి ప్రతి



శాఖ, పాఠశాలలు, ఉపాధ్యాయులు, గ్రామ స్థాయి కమిటీలు, బాలికలు కలిసి ముందుకు రావాలని, ప్రతి బాలికకు క్రింది అంశాలపై సమగ్ర శిక్షణ అందించడం జరిగింది. బాల్యవివాహాల పరిణామాలు, చైల్డ్ అభ్యాస్, పోక్సో యాక్ట్ 2012, బాల్యా వివాహ నిరోధక చట్టం 2006 మరియు ఆంధ్రప్రదేశ్ మోడల్ రూల్స్ 2023పైన అంతే కాకుండా బాలికల ప్రతిభను వెలికి తీయడానికి పాటల పోటీలను నిర్వహించి, సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తున్నామ న్నారు. బాలికలు ఆన్‌లైన్ గేమ్స్ మరియు ప్రమాదకర సోషల్ మీడియా కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎటువంటి ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ వేధింపులు ఎదురైనా వెంటనే 112 / 100 / 1098 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. పోలీస్ శాఖ వెంటనే స్పందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ నారాయణ, టీడీపీ జిల్లా, కార్యదర్శి మల్లికార్జున ట్రైనింగ్ ఎస్పై మహేష్, ప్రిన్సిపాల్ నాగరత్న బాయి, హెల్త్ సూపర్వైజర్ వెంకట రమణ, సి హెచ్ ఓ పద్మావతి, ఏ ఎన్ ఎం భారతి, మహిళా పోలీసులు కోమల, ఫక్రున్, నిర్మల, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయాల్లో మౌలిక వసతులు కల్పించండి..

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి..

### నగరపాలక సంస్థ కమిషనర్ కు ఏపీ ఎన్జీవో నగర శాఖ వినతి

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్

వార్డ్ సచివాలయ కార్యాలయాల్లో కనీస మౌలిక వసతులు లేక ఉద్యోగులు ముఖ్యంగా మహిళ ఉద్యోగినీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. టాయిలెట్స్ వాష్రూమ్స్ లేని పరిస్థితి ఉందని.. మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ఏపీ ఎన్జీవో నగర శాఖ అనంతపురం అధ్యక్షులు మనోహర్ రెడ్డి, కార్యదర్శి శ్రీధర్ బాబు లు కోరారు. శుక్రవారం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామిని కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. సచివాలయ ఉద్యోగులకు సంబంధించి ముఖ్యంగా వెల్ఫేర్ కార్యదర్శి ఎడ్యుకేషనల్ కార్యదర్శి సాధారణ సెలవులు ఇవ్వడం జరుగుతుంది. వీరి సెలవులకు సంబంధించి నోడల్ ఆఫీసర్ మంజూరు చేసే అధికారం ఇవ్వాలని కోరారు. సచివాలయాల్లో కంప్యూటర్స్ ప్రింటర్స్ చెడిపోయినప్పుడు వెంటనే వాటిని మరమ్మత్తు చేసి ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వివిధ సమస్యలపై స్పందించిన కమిషనర్ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో నగర నాయకులు రామ్నాథ్ రెడ్డి, దామోదర్ శ్రీనివాసులు. రాజేంద్రప్రసాద్. సుధాకర్ రెడ్డి. రమణారెడ్డి. రామాంజనేయులు. శివనాగ ప్రసాద్. ఉమాశంకర్. సుదర్శన్ శర్మ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## మధ్యవర్తులను నమ్మొద్దు..

### అర్హులైన రైతులందరికీ డీపీలు అందజేస్తాం...

### ట్రాన్స్కో ఉద్యోగులందరూ చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలి..

### విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషాద్రి శేఖర్



**అనంతపురం టౌన్, మేజర్ న్యూస్ :** రైతులందరికీ మెరుగైన సేవలు అందిస్తాం. ఎవరు డిపిల కోసం మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు. అర్హులైన రైతులందరికీ డీపీలో అందించే బాధ్యత నాదే అనీ విద్యుత్ శాఖ ఎస్ ఇ శేషాద్రి శేఖర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ.. ట్రాన్స్కో ఉద్యోగులం దరూ చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా సేవలు అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఏఈలపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వాళ్లు అలాంటి వాటికి ఆస్కారం లేకుండా సేవలు అందించాలన్నారు.

## తడి చెత్త, పొడి చెత్త సేకరణపై ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపీడీవో చంద్రశేఖర్



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** కొండాపురం పంచాయతీలో సమిత్వ ఇంటింటి ఆధార్ సేకరణను మరియు తడి చెత్త పొడి చెత్త సేకరణను డిప్యూటీ ఎంపీడీవో చంద్ర శేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొండాపురం, సుగేపల్లి, కోనాపురం గ్రామాలలో పారిశుద్ధ్య పచ్చదనం పరిశుభ్రత గురించి ప్రజలకు తెలియజేస్తూ గ్రామాల్లో చెత్త కుప్పలు రోడ్డుపై నీరు వదలకుండా ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం సచివాలయంలో రికార్డులు పరిశీలించి ప్రతి రికార్డు పూర్తిగా అప్డేట్ చేయాలని సచివాలయ ఉద్యోగులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల వనిత, మల్లి, పంచాయతీ కార్యదర్శి అనిత, వెటర్నరీ అసిస్టెంట్ ప్రియాంక, వెల్ఫేర్ అసిస్టెంట్ హనుమంతు, లైన్మెన్ లింగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 5న జిల్లాలో
# మెగా పిటిఎం 3.0
### కలెక్టర్ శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో డిసెంబర్ 5న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ మేరకు మెగా తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం (మెగా పిటిఎం 3.0)ను ప్రతీ ప్రభుత్వ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. సమగ్ర ప్రణాళికతో నిర్వహించేందుకు శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలోని చాంబర్ లో కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులు, విద్యాశాఖ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..** విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, అభ్యాస ఫలితాలు, హాజరు, ప్రవర్తన, అభ్యాస అంతరాలు వంటి అంశాలపై తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

**కలెక్టర్ సూచించిన కీలక అంశాలు :** డిసెంబర్ 5న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా పిటిఎం 3.0 నిర్వహణ తప్పనిసరి అన్నారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలపై చర్చించేందుకు తల్లిదండ్రులను



పెద్దఎత్తున ఆహ్వానించాలన్నారు. సమాజ భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేయాలనీ, అన్ని జిల్లా పరిషత్, మండల పరిషత్, ఏపీ రెసిడెన్షియల్, కేజీబీవీ ప్రభుత్వ, ఎం జె పి , ఏపీ మోడల్ స్కూళ్లు, జూనియర్ కాలేజీలు ఇందులో భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతి తరగతి ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పురోగతి, హాజరు, ప్రవర్తన, అభ్యాస లోపాలు తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా చర్చించాలన్నారు. అసెస్మెంట్ బుక్స్, హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు పూర్తిగా అప్డేట్ చేయాలనీ, ఎంఈఓ లు పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప, సమగ్ర శిక్ష ఎపీసీ దేవరాజు, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వీ.వి.ఎస్. శర్మ, ఆనందకుమార్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోడౌన్లను తనిఖీ చేసిన
### కలెక్టర్ శ్యాంప్రసాద్



శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి **మేజర్ న్యూస్: :** ధర్మవరం మార్కెట్ యార్డు నందు ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం నెల వారి తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## మీకోసం.. మీ సమస్యల
# పరిష్కారం కోసమే ప్రజా దర్బార్
### ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాదర్బార్‌ను నిర్వహించాలని ఆదేశించింది

**కూటమి ప్రభుత్వం విటమిన్ టాబ్లెట్ వంటిది**

**హెూదా లేని ప్రతిపక్ష పార్టీ మళ్లీ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోంది**

**పజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ ను నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ మంత్రి నారా లోకేష్ లు ఆదేశించడం జరిగిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని వాటర్ ట్యాంక్ నందు 4,5,6,7,8,31 వార్డులకు సంబంధించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ను ఏర్పాటు చేశారు. సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ మీకోసం మీ సమస్యలు పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సహృదయంతో కృషి చేస్తోందని, ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరుగుతోందని, సత్యసాయి బాబా శతజయంతి వేడుకలలో అధికార యంత్రాంగం అంతా పుట్టపర్తి లో ఉండడం వల్ల గత శుక్రవారం ప్రజా దర్బార్ ను నిర్వహించలేక పోయామని, ఇది అంశంపై తనకు షోకాజ్ నోటీస్ కూడా వచ్చిందని.. అంటే ఈ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారానికి ఎంత చిత్తశుద్ధితో కృషి చేస్తోందో మీరంతా ఒకసారి ఆలోచన చేయాలని ప్రజలకు సూచించారు. సమావేశంలో ఫిర్యాదుదారులు ఓపిగ్గా ఉండాలని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే ఆర్థికపరమైన ఫిర్యాదుల పట్ల కౌన్సిల్ ఆమోదం పొంది సమస్యలను పరిష్కరిస్తామని, రెవెన్యూ ,ఇతర సమస్యలపై ఫిర్యాదులను రెండు మూడు రోజులలోనే పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వంలోని ప్రతి ఎమ్మెల్యే కూడా ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించాలని స్పష్టంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆదేశించారన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రభుత్వానికి తేడాను ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలు రాష్ట్రం బాగుండాలని, అభివృద్ధి చెందాలని, ప్రజలు బాగుండాలన్న ఆలోచనతో ఇంటికి వెళ్తున్నట్లు పేర్కొన్నారు. మళ్లీ హెూదా లేని ప్రతిపక్ష పార్టీ ప్రజలను మళ్లీ మభ్యపెట్టాలని చూస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రోజు వేసుకుని విటమిన్ లాంటిదని, వైసిపి హయాంలో గంజాయి, సారాయి, మత్తు పదార్థాలు లాంటిదని విమర్శించారు. మీరు బాగుండాలన్న, మీ ఆరోగ్యం బాగుండాలన్న, మీ కుటుంబం బాగుండాలన్న విటమిన్ టాబ్లెట్ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ప్రజా సమస్యల పై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఫిర్యాదులు స్వీకరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, రాష్ట్ర స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదున్నిసా, వైస్ చైర్మన్లు రాజశేఖర్ ఆచారి ,బాబయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్లు కళ్యాణ్ కుమార్, పిచ్చిల్లి శంకర, మహబూబ్ బాషాతో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**హిందూపురం మేజర్ న్యూస్ :** స్థానిక నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ దీపికా ఆధ్వర్యంలో హిందూపురం మండలం కిరికెర పంచాయతీ రివర్స్ కాలనీలో శుక్రవారం ప్రైవేట్ కళాశాల వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు కార్యకర్తలు, వీవర్స్ కాలనీవాసుల సమక్షంలో ప్రజా సమస్యలపై రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ఆ ప్రాంతంలోని సమస్యలు అందరికీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రైవేట్ మెడికల్ కళాశాలలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ విశేష స్పందన లభించింది. గత వైసిపి ప్రభుత్వంలో చేపట్టిన ప్రజా అభివృద్ధి ప్రజా సంక్షేమం, కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఏ విధంగా ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్న విషయం వైసిపి సమన్వయకర్త దీపిక ప్రజలకు అవగాహన కల్పించారు. నియోజకవర్గ అభివృద్ధి కాగితాలకే పరిమితమైందని ఆచరణలో ఏమాత్రం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు అన్ని బూటంకం హామీల లనే పేర్కొన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటుకు సన్నద్ధమవుతున్నారని రాబోవు రోజుల్లో వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి రావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాము, ఎంపీటీసీలు ధనుంజయ రెడ్డి,వైస్ సర్పంచ్ నరేంద్ర, రంగయ్య, కవిత, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అమానల్లా, జిల్లా కార్యదర్శి తిప్పేరుద్రయ్య, తదితర స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి
### - నేటి విద్యకు ప్రధానధార్మిక కర్త మహాత్మ జ్యోతి పూలేనే -అఖిలపక్ష నాయకులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నాగలకట్ట వద్ద శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను పలువురు నాయకులు జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అఖిలపక్ష నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణ నాయుడు, పోరకల రమణ. విశ్రాంత ఉపాధ్యాయుడు లక్ష్మన్న, తదితర నాయకులు మాట్లాడుతూ బడుగు తదితర నాయకులు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక సంస్కర్త శాస్త్ర తత్వవేత్త రచయిత విద్యావేత్త అయినటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే కుల వివక్షకు వ్యతిరేకంగా స్త్రీల ఆత్మస్థైర్యం హక్కుల కోసం పోరాడిన సామాజిక తత్వవేత్త సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావు పూలే ని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నిలవాలని మహాత్మ జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోరకల రమణ, విశ్రాంత ఉపాధ్యాయులు కనుముక్కల లక్ష్మన్న, ఎర్రవంకపల్లి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దయ్య, మండల కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు సాంబ శివారెడ్డి,ఆగిశం ప్రతాప్, పుట్ల రవీంద్ర, మాజీ సింగల్ విండో డైరెక్టర్ నరసింహులు, కుల్లాయి నాయక్, డీలర్ వై నరసింహులు, పూల రామయ్య, సేవే నాయక్, సూరి,.ఎంపీ గంగిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, తేజేశ్వర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అయ్యప్ప స్వామి సన్నిధానం లో శుక్రవారం జరిగిన అయ్యప్ప స్వామి ఉత్సవ అన్విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానం మాజీ మేల్ శాంతి రెజికుమార్ స్వామి వారు ప్రాణప్రతిష్ట, సంప్రోక్షణ, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ పూజా కార్యక్రమం లో గురుస్వామి తులసి స్వామి పాల్గొన్నారు. స్థానిక గజ్జలరెడ్డిపల్లి కి చెందిన లక్ష్మీదేవమ్మ, మోహన్ కుమార్, హరిత, యోషిక కుటుంబ సభ్యులు అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని ఆలయానికి అందించారు. ప్రాణప్రతిష్ట పూజా కార్యక్రమం అనంతరం మేల్ శాంతి స్వామి లక్ష్మీదేవి కుటుంబ సభ్యులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ ప్రాణ ప్రతిష్ట పూజా కార్యక్రమానికి అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప మాలాదారులు పాల్గొన్నారు.

## రైతన్నల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, అందులో భాగంగా గత కొన్ని రోజులుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని. ఈ కార్యక్రమానికి కదిరి ఏడిఏ సనావుల్లా రైతులకు రైతన్న మీకోసం కార్యక్రమంలో ప్రధాన మైన పంచ సూత్రాల గురించి వివరించడం జరిగింది. మండలంలోని అన్ని ఆర్బీకే కేంద్రాలలో సిబ్బందిని కూడా త్వరితగతిన రైతన్న మీకోసం కార్యక్రమం పూర్తి చేయాలని ఏడిఏ ఆదేశించారు. అదే విధంగా మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ హక్, రైతులు అన్నదాత సుఖీభవ, తదితర పథకాల నందు ఉన్న సందేహాలను రైతుల కు వివరించారు. ఏఈఓ రంగాచారి, వీహెచ్ఎ శిరీష , రైతులకు ఉద్యాన వన శాఖ చేపట్టే వివిధ పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చీరల తయారీని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు పవర్లూమ్స్, హ్యాండ్లూమ్స్ తయారీ సెంటర్లను స్వయంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పరిశీలించారు. పట్టణంలోని జింక రామాంజనేయులు యూనిట్, శారద నగర్ లోని గుద్దటి ఈశ్వరయ్య యూనిట్లను వారు సందర్శించారు. అక్కడ చీరలు నేస్తున్న వారితో స్వయంగా మాట్లాడి చీర తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. చీర తయారీలో డిజైనింగ్ రీలింగ్ డయింగ్ క్రిస్టియన్ తదితర వివరాలను యూనిట్ యజమానులు, డిజైనర్ నాగరాజు ద్వారా వివరంగా తెలుసుకున్నారు. చీర తయారీకి ఏమేమి ముడి సరుకులు వాడుతారు? చీర తయారీకి ఎన్ని రోజులు పడుతుంది? చీర తయారీకి గిట్టుబాటు ధర లభిస్తుందా? లేదా అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత కార్మికుల సమస్యలు గూర్చి కూడా అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చేనేత కార్మికులు, చేనేత పరిశ్రమ నడుపుతున్న వారు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం టిడిపి నాయకుడు పరిశే సుధాకర్ చేనేత సమస్యలపై



వివరాలను తెలుపుతూ వినతి పత్రాన్ని కలెక్టర్కు అందజేశారు. మీ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి తెలుపుతానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సురేష్ బాబు, హ్యాండ్లూమ్ ఏడి రామకృష్ణ, డిఓ. రమణారెడ్డి, ఏ డి వో లు సుబ్బరాయుడు, శీనా నాయక్, డిజైనర్ నాగరాజు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్

## -ఎన్టీఆర్ హౌసింగ్ దరఖాస్తుల స్వీకరణ

చెన్నేకొత్తపల్లి:(మేజర్ న్యూస్)కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త పథకాలైన ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 మరియు నందమూరి తారక రామారావు హౌసింగ్ పథకం 2025 లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా, ఈరోజు చెన్నేకొత్తపల్లిలోని బీసీ కాలనీ నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ సిబ్బంది నిరుపేద ప్రజల నుంచి కొత్త గృహాల కోసం దరఖాస్తులు స్వీకరించారు. నిరుపేదలకు సొంత గృహాన్ని



అందించే లక్ష్యంతో ఉద్దేశించిన ఈ పథకాల కింద దరఖాస్తు చేసుకునేందుకు బీసీ కాలనీ ప్రజలు ఉదయం నుంచే తరలి వచ్చారు. సిబ్బంది వారికి పథకం వివరాలు, దరఖాస్తు ప్రక్రియ గురించి వివరించారు. ఈ దరఖాస్తుల పరిశీలన తర్వాతే తుది లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని హౌసింగ్ అధికారిని భూమిక తెలిపారు.

## బూదిలిలో రైతన్న

# మీ కోసం కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని బూదిలి గ్రామంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాపకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ లబ్ధిదారులతో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వంలోనే రైతులకు సబ్సిడీ పనిముట్లపై రైతులకు అన్ని రకాల ఎరువులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్, టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్తకళ డైరెక్టర్ పులేరు సోమశేఖర్, మాజీ ఎంపీపీ నిమ్మల విధ్యా ధరణి, సర్పంచ్ సరోజ నాగేనాయక్, బూదిలి టీడీపీ నాయకులు లక్ష్మి పతి, విక్రమ్ గౌడ్ ప్రభు శంకర్, రామచంద్ర, బ్రహ్మయ్య, రామ్ భూపాలరెడ్డి, రవి, ఈడిగ కుమార్ గౌడ్, అచ్యుత్, రోహిత్, అనుమోలు హరి, వృషభ దేవుడు, ప్రకాష్, చాంద్ భాష, బొబ్బిలి రామ్మోహన్, గంగంపల్లి సుభహన్, షబ్బీర్, జీనా, బయప్ప, బల్లు, భరకత్, ఈశ్వర్, అంజి, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్ బూత్ ఇంచార్జ్ లు గోరంట్ల మండల నాయకులు, మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగిరిలో క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగంగా శిక్షణ

**ఎంపీడీవో గంగాదేవి**

రామగిరి మేజర్ న్యూస్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఉద్దేశంతో శుక్రవారం రామగిరి మండల కేంద్రంలో ఎంపీడీవో గంగావతి ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ లో భాగంగా శిక్షణ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగావతి పారిశుద్ధ కార్మికులకు తగు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులకు మండల కేంద్రంలోని అన్ని వీధులలో పరిశుభ్రంగా ఉండాలని,పరిసరాలు పరిశుభ్రంగా లేకుంటే దోమలు ఎక్కువై ప్రజలు వ్యాధుల బారిన పడతారని కావున పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, క్లాత్ మిత్ర మరియు క్లాత్ మిత్ర షెడ్ పాల్గొన్నారు.

# చిగిచెర్లలో ఘనంగా రాష్ట్రస్థాయి జూడో పోటీలు ప్రారంభం

**జూడో పోటీలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ నుండి ప్రత్యేక ఆర్థిక సహాయం**

ధర్మవరం, రూరల్ మేజర్ న్యూస్ 69వ ఆంధ్రప్రదేశ్ ఎస్ జీ ఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూడో ఛాంపియన్‌షిప్ (2025-26) కు చిగిచెర్ల ప్రభుత్వ జెడ్పీ . హై స్కూల్ వేదికగా శుక్రవారం నాడు అండర్-14 మరియు అండర్-19 విభాగాలకు చెందిన బాల, బాలికల రాష్ట్రస్థాయి జూడో పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.నవంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ రాష్ట్రస్థాయి పోటీలను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గారు ముఖ్యఅతిథిగా హాజరై అధికారికంగా ఆరంభించారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూక్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగ డానికి కావాల్సిన అన్ని అవకాశాలు, సమృద్ధిగా వసతులు కల్పించడమే మా లక్ష్యం. క్రీడాకారులకు ఏ విధమైన సహాయం కావాలన్నా ధర్మవరం ఎం డీ ఏ కార్యాలయం ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. అలాగే క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కోసం రాష్ట్రారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అందించిన లక్ష రూపాయలను హరీష్ బాబు నిర్వహులకు బహూ



కరించారు.పోటీల నిర్వహణలో సాయిసత్యసాయి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కీలక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది యువ క్రీడాకారులు జూడో విభాగంలో తమ ప్రతిభను నిరూపించుకునేందుకు పాల్గొంటు న్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మహబూబ్ భాష, ఎంపీడీవో సాయి మనోహర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మాజీ జెడ్పీ చైర్మెన్ ఓబిరెడ్డి, పాఠశాల హెడ్ మాస్టర్ తిమ్మారెడ్డి, స్టేట్ అబ్జర్వర్ జయ సింహా, జిల్లా స్కూలు గేమ్స్ కార్యదర్శుల శ్రీనివాసులు, లక్ష్మి నారాయణ, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసంలో వ్యవసాయ అనుబంధ శాఖలు

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని మద్దనకుంట, ఉదుగురు గ్రామ సచివాలయం రైతు సేవా కేంద్ర పరిధిలో రైతన్న మీకోసం కార్య క్రమం నిర్వహించడం



జరిగింది. ఈ కార్య క్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ మద్దనకుంట గ్రామంలోని రైతుల ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసినటువంటి వ్యవసాయంలో ఐదు సూత్రాలను తెలియజేసి అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశం తెలియజేసి రాబోయే ఖరీఫ్, రబీ పంట కాలాలకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడంపై అవగాహన ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ఎంపీడీవో రామారావు, రఘు, ఎంజారప్ప, వీరికేతరయప్ప, పంచాయితీ కార్యదర్శి యోగానంద్, మాజీ సర్పంచ్ శకునప్ప, పంచాయతీ కార్యదర్శి వీరకరియప్ప, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ డీలర్ నాగరాజు, రైతు సేవా కేంద్రాల అధికారులు వెటర్నరీ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## " రాష్ట్రం మీదుగా తిరిగే మరికొన్ని ఎక్స్ ప్రెస్‌లు డిసెంబర్ వరకు పొడిగింపు"

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే మరికొన్ని ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను ప్రజల సౌకర్యార్థం డిసెంబర్ వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి రాయలసీమలోని కర్నూలు, అనంతపురం జిల్లాల మీదుగా బెలగావి వెళ్ళే నంబర్ 07043 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ను డిసెంబర్ 25 వరకు, బెలగావి నుంచి హైదరాబాద్ వెళ్ళే నంబర్ 07044 ఎక్స్ ప్రెస్ ను రైలును డిసెంబర్ 26 వరకు, కాచిగూడ నుంచి తిరుచానూరు వెళ్ళే నంబర్ 07787 ఎక్స్ ప్రెస్ ను డిసెంబర్ 25 వరకు, తిరుచానూరు నుంచి కాచిగూడ వెళ్ళే నంబర్ 07788 రైలు సర్వీసులను డిసెంబర్ 26 వరకు పొడిగించారు.

## పోలీసులు సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించాలి

**- సీఐ రామసుబ్బయ్య**

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం ఇంచార్జ్ సీఐ రామసుబ్బయ్య పోలీసుల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యాత్మక



గ్రామా లపై పోలీసులు దృష్టి సారించాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఆయా సమస్యాత్మ గ్రామాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచాలని, మండలంలో అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపాలనేది పోలీసుల కర్తవ్యమని, గ్రామాలలో గొడవలకు కారణమయ్యే వ్యక్తులను ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేయాలని, తదితర పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ వెంకటేష్, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## ఓటర్ల మ్యాపు ప్రక్రియపై బిఎల్ఓలకు అవగాహన అవసరం

**- ఆర్డీవో మహేష్**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఓటర్ల మ్యాపు ప్రక్రియపై బిఎల్ఓ లకు అవగాహన ఎంతో అవసరము అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ





సందర్భంగా పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో పట్టణ, రూరల్ బిఎల్ఓ లకు సమావేశాన్ని వారు నిర్వహించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ఓటర్ల జాబితా 2002 నుండి 2025 వరకు గల ఓటర్ల సక్రమమైన నమోదును మ్యాపింగ్ చేసి ఆ ప్రక్రియను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియ తొందరగానే బిఎల్వోలు పూర్తి చేయాలని తెలిపారు. 2002 నుండి 2025 వరకు ఓటర్లు ఉన్నారా, అవి సక్రమంగా ఉన్నాయా అన్నవాటిని పరిశీలిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను, ఆన్లైన్ నమోదును ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ డి టి ఈశ్వరయ్య, ఎన్నికల సిబ్బంది రాజకుమార్, రాజేశ్వరి, హేమలత, 157 మంది బిఎల్వోలు పాల్గొన్నారు.

## ఎన్నో దశాబ్దాల కల మడకశిర రెవిన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు.

**- సాకారం చేసిన కూటమి ప్రభుత్వం.**

**- సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు నారా లోకేష్,అనగాని సత్య ప్రసాద్ చిత్ర పటాలకు పాలాభిషేకం.**

**- హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు.**

మడకశిర మేజర్ న్యూస్: ఎన్నో దశాబ్దాల కల మడకశిర రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం జిఓ విడుదల చేయడంతో శుక్రవారం స్థానిక పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ అన గాని సత్యప్రసాద్ చిత్రపటాలకు కూటమి నాయకులు పాలా భిషేకం చేశారు. అనంతరం ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం లో 2022 సం,, ఫిబ్రవరి 22 నుంచి మూడు రోజులు మౌన, దీక్ష నిరసన ర్యాలీ ,రిలే నిరాహార దీక్ష, వంటి కార్యక్రమం అఖిలపక్షం నాయకులతో ప్రజలతో నిర్వహించిన జగన్మోహన్ రెడ్డి మడకశిర ప్రాంత వాసులపై చిన్న చూపు చూశారన్నారు. పెనుకొండ రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి అమరాపురం, ఆగళి, గుడిబండ, రోళ్ళ, మడకశిర మండల నుంచి పెనుగొండ సుదూర ప్రాంతమైనందున రెవెన్యూ సమస్యలపై ప్రజలు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. ఈ ప్రాంత వాసి ప్రజల కష్టాలను చూసిన కనికరించకుండా రెవిన్యూ శాఖ మంత్రిగా పనిచేసిన ఆర్డీవో కార్యాలయాన్ని



తీసుకోరాలేదన్నారు. . నిన్నటి రోజున మడకశిర ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు కోసం ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా మడకశిర ప్రాంత ప్రజలు ఎన్నో దశాబ్దాల నుంచి వేచి చూస్తున్న నెరవేరని కల సాకారం కావడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నార న్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, అనగాని సత్య ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు., త్వరలోనే మడకశిర లో నూతన ఆర్డీవో భవనాన్ని ఏర్పాటు చేసి ప్రారంభోత్సవానికి మంత్రులను పిలిపించి నియోజకవర్గ ప్రజలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికి అంగరంగ వైభవంగా ఆర్డిఓ కార్యాలయాన్ని ప్రారంభించడం జరుగుతుం దన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారా యణ, రాష్ట్ర మైనారిటీ డైరెక్టర్ భక్తర్ సాబ్, జిల్లా లీగల్ సెల్ రాధాకృష్ణ, మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు,నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు రంగనాథప్ప, కన్వీనర్లు నాగరాజు, నాగరాజు,మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, నియోజకవర్గ హనుమంతు,కౌన్సిలర్లు ఉమాశంకర్ బలరాం, క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్, ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు, అన్ని అనుబంధ కమిటీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### విపత్తులు సంభవించినప్పుడు ఎలా రక్షించుకోవాలో
## విద్యార్థులకు అవగాహన కల్పించిన (ఎన్డిఆర్ఎఫ్ )దళం



పరిగి మేజర్ న్యూస్ : స్థానిక మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేజీబీవీ శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ ఎన్డిఆర్ఎఫ్ బృందము ఇన్స్పెక్టర్ శ్రీ శాంతిలాల్ హెడ్ కానిస్టేబుల్ పాటిల్ రామకృష్ణ సహజ విపత్తుల గురించి మరియు మానవ నిర్మిత విపత్తుల గురించి వివరించడం జరిగినది .ఇందులో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు , భూకంపాలు సంభవించినప్పుడు, దట్టమైన పొగలు అల్లుకొన్నప్పుడు ఎలా ప్రాణాపాయ స్థితి నుంచి సురక్షితంగా తప్పించుకోవడం గురించి విద్యార్థులకు తెలియజేసారు. ముఖ్యంగా వయోజనులకు సిపిఆర్ ద్వారా ఇన్ఫంట్ చైల్డ్ హార్ట్ స్ట్రోక్ కు గురైనపుడు ఎలా రక్షించాలో ప్రదర్శనా పద్ధతి ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు కృపాసత్యరాజు కేజీబీవీ ప్రిన్సిపాల్ రమాదేవి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. పిల్లలు చాలా సంతోషంతో కృతజ్ఞత తెలిపి వారిని గౌరవంగా సాగనంపారు.

## శ్రీ మారెమ్మ దేవి జ్యోతుల మహోత్సవం



గుడిబండ మేజర్ న్యూస్: మండలం కేకాతి గ్రామంలో వెలిసిన మారమ్మ అమ్మ వారికీ పూల అలంకారాలు తో ఘనంగా జ్యోతులు ప్రత్యేక పూజ,నిర్వహించారు జ్యోతులు మహోత్సవని కి అనుబంధ సంఘ,నాయకులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నత్తనడకన కాలువ పనులు....
## తీవ్ర అవస్థలు పడుతున్న ప్రజలు



ముదిగుబ్బ మేజర్ న్యూస్ : స్థానిక జాతీయ రహదారికి ఇరువైపులా నిర్మిస్తున్న మురుగు నీటి కాలువ నిర్మాణం అసాధారణ జాప్యం అవుతోంది. ఈ కారణంగా ప్రజలు, ప్రయాణికులు, వ్యాపారులు, పాదాచారులు తీవ్ర అవస్థల పాలవుతున్నారు. సత్వరమే కాల్వ పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కాలువ నిర్మాణ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు తొలగించగా అడ్డుగా ఉన్నాయని నెపంతో పనులను వాటి సమీపాన నిలిపి వేయడం, కాలువ నిర్మాణానికి పెద్ద గోతులు తీయడం కారణంగా వర్షపు నీరు, మురుగు నీరు పేరుకుపోయి దుర్వాసన, దోమల బెడద కు ప్రజలు గురి అవుతున్నారన్నారు. పట్టణం లో ప్రధానమైన పుట్టపర్తి క్రాస్ లో విద్యుత్ స్తంభాలు అడ్డుగా ఉన్నాయని నెపంతో డ్రైనేజీ పనులను అర్థాంతరంగా ఆపివేయడం, రహదారిని సగం తొలగించడంతో వాహనాల రాకపోకల కు, విద్యార్థులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. వీటికి సమీపంలో ప్రతి శుక్రవారం వారపు సొంత నిర్వహించడం జరుగుతుందని సంతకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. మురుగు కాలువ నిర్మాణం కోసం పుట్టపర్తి రహ దారిని సగంపైగా తొలగించడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది గా మారిందన్నారు. వీటితోపాటు పట్టణం లోనూ పలుచోట్ల విద్యుత్ స్తంభాలను ప్రక్కకు తొలగించక పనులను ఆపివే యడంతో గృహస్తులు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. కాలువ నిర్మాణానికి మునిపే విద్యుత్ స్తంభాలను తొలగించేలా చర్యలు తీసుకొనక పనులు చేపట్టడంతో విద్యుత్ స్తంభాల తొలగింపు ఆలస్యం కావడం వలన పనులు ఎక్కడికక్కడ ఆగిపో తున్నాయన్నారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు స్తంభాలను తొలగించి మురుగు కాల నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

### సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి బస్టాండ్ లో దివంగత ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మడకశిర రెవెన్యూ డివిజన్ కోసం జీవో విడుదల అయిన సందర్భంగా మండలంలోని తెలుగుదేశం నాయకులు శుక్రవారం ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదములు తెలుపుతూ చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ మండలంలోని రైతులు భూ సమస్యలపై ఎంతో వ్యయ ప్రయాసా లు కూర్చి పెనుగొండ ఆర్డిఓ ఆఫీస్ కు వెళ్లాల్సి ఉండేదని ప్రస్తుతం ఆ బాధ తప్పిందని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఎమ్మెల్యే ఎంఎస్ రాజుల ప్రత్యేక చొరవతో మన మడకశిర కు రెవెన్యూ డివిజన్ కార్యాలయం రావడం మనం చేసుకున్న అదృష్టమని మండల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ తిప్పేస్వామి సింగిల్ విండో చైర్మన్ కుమారస్వామి మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రవికుమార్, క్లస్టర్ కన్వీనర్ శివకుమార్, క్లస్టర్ కో కన్వీనర్ కమ్మరి శివన్న వాల్మీకి జిల్లా ఉపాధ్యక్షుడు కోడిపల్లి రమేష్ మడకశిర ప్రభుత్వ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు తదితరులు పాల్గొన్నారు.

### మడకశిర రెవిన్యూ డివిజన్ ఏర్పాటుతో
## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ మండల నాయకులు కృతజ్ఞతలు



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం చిరకాల కోరిక కూటమి ప్రభుత్వం ద్వారా మడకశిర డివిజన్ ఏర్పాటు చేయ డం తో మండల నాయకుల అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమానికి గుడిబండ మండల్ కన్వీనర్ లక్ష్మీ నరసప్ప సింగిల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి డి శ్రీనాథ్,లాయర్ శివకుమార్ గుడిబండ ఎంపీటీసీ శశిధర్,క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్ జయరామప్ప నారాయణప్ప మాజీ ఎంపీటీసీలు కిష్టప్ప రాజేంద్ర ఈనాడు విలేకర్ షబ్బీర్ మల్లప్ప నిరంజన్ శ్రీరామప్ప గుడిబండ జనసేన అధ్యక్షులు మంజునాథ్ రమేష్ నాగరాజు సార్వభయ్య స్వామి మండల్ ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీకాంత్ చిత్రలింగ మండల నాయకులు కార్యక్రమం లో పాల్గొన్నారు.

## డిఎస్పిని కలిసిన టిడిపి నాయకులు




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా పుట్టపర్తి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఇందిరా ను శుక్రవారం పలువురు తెలుగు దేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఐ గా విధులు నిర్వహిస్తూ డిఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా తెలుగుదేశం నాయకులు బండి మల్లికార్జున, సాయినాథ్ బాబు, రవీంద్ర నాయక్ తదితరులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ సీఎం వైయస్ జగన్ ను కలిసిన సర్పంచ్



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నల్లచెరువు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ బెంగళూరు ఎయిర్ పోర్ట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. యువ సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డిని వైఎస్ జగన్ అభినందించి యువత పాత్ర రాజకీయాల్లో కీలకమని, గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారన్నారు.

## నివాళులర్పించిన వైసీపీ మండల కన్వీనర్



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని భూలేనాయక్ తాండా కు చెందిన వైఎస్ఆ ర్సీపీ సీనియర్ నాయకులు వెంకటరమణ నాయక్ ఆకస్మిక మరణం పట్ల మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి తీవ్రమైన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం తాండాకు చేరుకుని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుమారుడు మునీంద్ర నాయక్ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి పార్టీ తరఫున పూర్తి అండగా ఉంటామని, అవసరమైన సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటామని అశోక్ వర్ధన్ రెడ్డి అన్నారు.వెంకటరమణ నాయక్ పార్టీకి, గ్రామ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని, ఆయన మరణం పార్టీకి లోటు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డప్ప రెడ్డి, రమేష్ నాయక్, సూర్య నారాయణ, వార్డు మెంబర్ బబ్జాన్, అమీర్, అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల పై అవగాహన



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కటారుపల్లి పంచాయతీ దాసరి వాండ్ల పల్లి గ్రామం నందు శుక్రవారం ప్రతి నెల నిర్వహించినటు వంటి పౌరహక్కుల దినోత్సవంలో భాగంగా తహశీల్దార్ బాబు రావు, జమేదార్ గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తహశీల్దార్ బాబురావు మాట్లాడు తూ.. ఎస్సీ, ఎస్టీ కులాల ప్రయోజనాలను పరిరక్షించడానికి పౌర హక్కుల చట్టాన్ని 1955లో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ చట్టం ఉద్దేశం అంటరాని తనాన్ని అన్ని రకాలుగా నిర్మూలించడం, అన్ని వర్గాలకు పౌర హక్కుల పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం కొరకు ఈ కార్యక్ర మాన్ని ప్రతి నెల చివర మండల స్థాయి అధికారులతో, ప్రజాప్రతినిధులు సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ వర్గాల సామాజిక ఆర్థిక సాంస్కృతిక వివక్షత గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోకృష్ణప్ప, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మూడవరోజు శిక్షణ కార్యక్రమం

### శిక్షణకు హాజరైన డివిజనల్ డెవల ప్మెంట్ అధికారి వెంకటరత్నం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని ధనియనిచెరువు గ్రామ పంచాయతీ పరిధిలో మూడవ రోజు శిక్షణ కార్యక్రమంలో పచ్చదనంతో కూడిన పరిశుభ్రమైన గ్రామం క్రింద ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం 14 గ్రామ పంచాయతీలలోని క్లాప్ మిత్రాలతో, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, సచివాలయ సిబ్బంది తో కలిసి అన్ని గ్రామాలను తిరిగి ఇంటింటా చెత్త సేకరణ చేసి, చెత్తసేకరణ పై అవగాహన కల్పించి ఆ చెత్తను ధనియని చెరువు ఎస్ డబ్ల్యూ పిసి కి తరలించి వేరుచేసి వర్మీ తయారు చేసే విధానాన్ని అందరూ క్లాప్ మిత్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటరత్నం పాల్గొనడం జరిగింది. ఏ విధంగా చెత్త సేకరణ చేసాము, ఆ విధంగా మీరు ప్రతి గ్రామపంచాయతీలోన నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పసివాడి ప్రాణాన్ని.. వైద్యులు రక్షించారు..

**బకెట్ లో పడిపోయిన చిన్నారి..**
**అత్యవసర వైద్య చికిత్సను అందించి చిన్నారి ప్రాణాన్ని కాపాడారు...**
**వారి కుటుంబ సభ్యులు వైద్యులను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు**



**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని రాణి నగర్ కు చెందిన 11 నెలల ఆహిల్ అనే చిన్నారి శుక్రవారం ఉదయం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అత్యవసర వైద్యం కోసం వచ్చాడు. తన ఇంటిలో బకెట్ లో నీరు ఉండడంతో అందులో ఆడుకునేందుకు ఆ చిన్నారి ఇష్టపడ్డాడు. అయితే ఆ చిన్నారి ఒక్కసారిగా ఆ నీటి లో పడిపోయాడు. ఆ చిన్నారి గుండె చప్పుడు వినిపించలేదు. భయభ్రాంతులకు గురైన వారి కుటుంబ సభ్యులు ఆ చిన్నారిని గమనించిన వారు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరీక్షించిన వైద్యులు చిన్నారి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని గుర్తించారు. వారి కుటుంబ సభ్యులకు కూడా చిన్నారి ఊపిరి ఆడడం లేదంటూ తాము తమ సాయ శక్తుల ప్రయత్నిస్తామని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. దీంతో కన్నీరు మున్నీరుగా విలపించిన వారి కుటుంబ సభ్యులు మొత్తం భారం అంతా వైద్యుల పైనే వేశారు. దీంతో అత్యవసర వైద్య విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన వైద్యులు డాక్టర్ నూరుల్లా ఖాన్, డాక్టర్ మహేష్ బాబు, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ రామాంజనేయులు ఆ చిన్నారికి అత్యవసర వైద్య విభాగంలో సిపిఆర్, ఇంటిబేషన్, కార్డియాక్ మానిటరింగ్ వంటి ప్రత్యేక వైద్య సేవలతో ఆ చిన్నారికి వైద్య సేవలను వేగవంతంగా అందించారు. దీంతో ఆ చిన్నారి గుండె చప్పుడు ఒక్కసారిగా కొట్టుకుంది. ఆ చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు వారు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. చిన్నారి గుండె సాధారణ స్థితికి చేరుకోగా, చిన్నారి పల్స్ కూడా సాధారణ స్థితికి వచ్చింది. దీంతో వైద్యుల ప్రత్యేకమైన పర్యవేక్షణ అవసరమని తెలుసుకున్న వారు ఆ చిన్నారికి సంపూర్ణమైన ఆరోగ్యం అందిందని గ్రహించి వైద్యుల పర్యవేక్షణ కోసం పీడియాట్రిక్ విభాగానికి తరలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వైద్య బృందాన్ని చిన్నారి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతాలను తెలియజేశారు. ఇలాంటి అత్యవసర వైద్య విభాగాన్ని అత్యంత వేగంగా అందించినందుకు వారికి తమ కుటుంబం తరఫున ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వైద్యులను అందరూ ప్రత్యేకంగా కొనియాడారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# పార్టీల పేరుతో ప్రజలపై దాడులు చేస్తే సహించం

**బాధితుల పక్షానే నిలబడతాం**
**పార్టీలో చేరితే సీఎంఆర్ఎఫ్ నిధులు ఇస్తారా?**
**బీసీ, ఎస్సీలపై వేధింపులు ఆపాలి**
**వడ్డే కళావతికు రెండు లక్షల ఇరవై వేలు ఆర్థిక సాయం**
**- మాజీ ఎంపీ తలారి రంగయ్య**





**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలపై దాడులు చేస్తూ, వేధిస్తున్నారని మాజీ ఎంపీ తలారి రంగయ్య మండిపడ్డారు. పట్టణంలోని వడ్డే బయన్న కూతురు కళావతి కి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆదేశాల మేరకు, ఎన్నారై చెందిన జస్వంత్ రెడ్డి, దీపక్ రెడ్డి, బాధితురాలకు రెండు లక్షల ఇరవై వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులకే ప్రభుత్వ పథకాలు, సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తామనడం, దౌర్భాగ్యం అని మాజీ ఎంపీ తలారి రంగయ్య మండిపడ్డారు. పార్టీల పేరుతో అమాయకుల ప్రజలపై దాడులు సహించేది లేదని మాజీ ఎంపీ హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు, సీఎం రిలీఫ్ ఫండ్లను ప్రజలకు అందించిన విషయం మాజీ ఎంపీ గుర్తు చేశారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో చేరితే సీఎంఆర్ఎఫ్ నిధులు ఇస్తామని, పార్టీలో చేరితే తప్ప, సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ఎస్సీ బీసీ కులస్తులపై ఎమ్మెల్యే సురేంద్రబాబు, తెలుగుదేశం నాయకులు దౌర్జన్యాల ఆపాలన్నారు. నియోజకవర్గంలో టిడిపి వేధింపులకు గొల్ల మమత, తలారి శ్రావణి, చాకలి రామాంజనేయులు, రత్నమ్మ బోయ ఆనంద్, తలారి రత్నమ్మ ఇలా ఎంతోమంది అమాయకులు తెలుగుదేశం పార్టీ వేదింపులకు తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డారని మాజీ ఎంపీ తలారి రంగయ్య విమర్శలు గుప్పించారు. టిడిపి నాయకులు వేధింపులకు తాళలేక తలారి శ్రావణి ఆత్మహత్య చేసుకుంటే, రెండు లక్షల ఇచ్చి కేసు మా పి చేపిస్తారా అంటూ మాజీ ఎంపీ ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ, తదితర కులాలపై దాడులు చేస్తే సహించేది లేదని మాజీ ఎంపీ తేల్చి చెప్పారు. బోయ ఆనంద్ మరణాన్ని ఆత్మహత్యక చిత్రీకరించి, వాల్మీకుల కులస్తులను కించపరుస్తున్నారని, ఆనంద్ హత్య పరువు హత్యగా మృతుని తల్లిదండ్రులు ఆరోపిస్తున్న పట్టించుకునే నాథుడే లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రజలపై దౌర్జన్యాలకు హత్యలకు పాల్పడకుండా టిడిపి నాయకులు ఉండాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య హెచ్చరించారు. నియోజకవర్గంలో జరుగుతున్న దాడులను మీడియాకు వివరిస్తూ భావోద్వేగానికి మాజీ ఎంపీ గురయ్యారు. అనంతరం జస్వంత్ రెడ్డి, దీపక్ రెడ్డి లకు, పార్టీ నాయకులు ఘన సన్మానం చేశారు.

# మహిళల విద్య కోసం ఎనలేని కృషి చేసిన మహాత్మా జ్యోతిబాపూలే

**బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసినమహనీయుడు**
**- జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**
**జ్యోతిబాపూలే విగ్రహానికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్**



అనంతపురము, న్యూ టౌన్ మహాత్మా జ్యోతిబాపూలే మహిళల విద్య కోసం ఎనలేని కృషి చేసారనీ, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహానుభావులు మహాత్మ జ్యోతిబాపూలే అని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు.

శుక్రవారం ఉదయం మహాత్మా జ్యోతిబా పూలే గారి 135వ వర్ధంతి సందర్భంగా అనంతపురము నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ సంబంధిత బిసి సంక్షేమ శాఖ, తదితర అధికారులతో కలసి జడ్పీ చైర్ పర్సన్ బోగి గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే మహారాష్ట్రలో జన్మించి భారత దేశంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. స్త్రీలకు విద్య అవసరాన్ని గుర్తించి ఆ దిశగా ఎనలేని సేవ చేసిన మహా మనిషి జ్యోతిబాపూలే అని తెలిపారు. ఆనాటి సామాజిక పరిస్థితులు నేపథ్యంలో సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి అన్నారు. మన జిల్లాలో ఇప్పటికీ కొన్ని చోట్ల బాల్య వివాహాలు జరుగుతున్నాయని, జ్యోతిబా పూలే ఇచ్చిన ఆశయాలను, ఆదర్శాలను ప్రజలందరూ అర్థం చేసుకొని, జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా, మహిళా విద్యపై దృష్టి సారించి అందరినీ విద్యావంతులను చేయాలని వారు కోరారు. భారతదేశ చరిత్రలో సామాజిక సంస్కరణలకు జ్యోతిబాపూలే ఆద్యుడని తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాలు కూడా ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందాలని అందరి సమానత్వం కోసం కృషి చేశారని తెలిపారు.

**పరిశ్రమల ఏర్పాటుకు**

# సత్వర చర్యలు..

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..**–జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ఆయా శాఖల అధికారులు ప్రోత్సహించి పరిశ్రమల ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 64వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్టిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఎంఈజిపి పథకం ద్వారా అర్హులైన వారి నుండి నాణ్యతగల పథకాలను ఎంపికచేయాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో 2 యూనిట్లకు గాను, విద్యుత్ రాయితీలకు 3 లక్షల 84 వేల 860 రూపాయలు, వడ్డీ రాయితీ కింద 4 యూనిట్లకుగాను 4 లక్షల 68 వేల 806 రూపాయలు, పెట్టుబడి రాయితీ కింద 11 యూనిట్లకు గాను, 3 కోట్ల 88 లక్షల 29 వేల 330 రూపాయలు సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి విరివిగా రుణాలు మంజూరు చేయించాలని ఎల్డిఎంని ఆదేశించారు. ఏపిఐఐసి పారిశ్రామికవాడలలో ఇంకా ఉత్పత్తి ప్రారంభించని యూనిట్లను వెంటనే ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జెడ్ఎం ఏపిఐఐసిని ఆదేశించారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

**- ధర్మవరం బీసీ సంఘం ఉద్యోగుల ఆధ్వర్యంలో నివాళులు**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా ధర్మవరం కాలేజ్ సర్కిల్లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ ఉద్యోగులు అందరూ కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘంధర్మవరం ఉద్యోగులు ఎజ్జన్న ,ఈశ్వరయ్య ,బలరాం, ఉలుకుందప్ప, నారాయణస్వామి ,మల్లికార్జున సికె సీనామెడికల్ డిపార్ట్మెంట్ నరసింహులు లక్ష్మన్న ఆర్టీసీ నాగప్ప ,నాగరాజు , చంద్ర, వెంకటేష్ టీచర్స్ ఇరిగేషన్ సీనా ఆర్ అండ్ బి శివ, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించి 1890 నవంబర్ 25న పరమపదించారన్నారు. విద్యకు దూరంగా ఉన్న ఆనాటి ప్రజలందరూ విద్యావంతులు కావాలని ఆశయంతో పూలే ముందుకు వెళ్లారన్నారు. మహిళలు విద్యావంతులైతే కుటుంబం అభివృద్ధి చెందుతుందని భావించిన మహనీయుడన్నారు. దీంతో తన సతీమణి సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పి 1848లో భారత దేశంలోనే బాలికల పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప సంఘసంస్కర్త ప్రజల నేత మహాత్మా అనే బిరుదు పొందారన్నారు. రైతులు కార్మికులు పేద బడుగు బలహీన వర్గాల అసమానతలను నిర్మూలనకు అహర్నిశల కృషిచేసిన సంఘసంస్కర్త అని ఆయన ఆశయాలు సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

# కుటుంబ, వ్యక్తిగత గొడవలు కూడా పరిటాల సునీతకు ఆపాదిస్తారా..?

**- అంగన్వాడి హెల్పర్ విషయంలో వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి**
**- వైసీపీ, ఆ పార్టీ కర పత్రిక పై టీడీపీ నాయకుల ఆగ్రహం**
**- రామగిరి టిడిపి నాయకులు ఆగ్రహం**



రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గంలో ఏ ఇంట్లో ఏ గొడవ జరిగినా.. ఎవరు వ్యక్తిగతంగా గొడవ పడ్డా దానిని పరిటాల సునీతకు ఆపాదిస్తున్నారని రామగిరి మండల టీడీపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కరపత్రిక లో వచ్చిన కథనం మీద వారు తీవ్రంగా స్పందించారు. మంగాపురంలో అంగన్వాడీ హెల్పర్ ఇంద్రజపై దాడి చేశారని.. ఆమెను రాజీనామా చేయాలని టీడీపీ నాయకులు ఒత్తిడి చేస్తున్నారంటూ చేసిన ఆరోపణల మీద వారు ఘాటుగా స్పందించారు. గ్రామంలో గొల్ల ఇంద్రజ, గొల్ల శ్రీనివాసులు కుమారుడు గొల్ల విష్ణు కుటుంబానికి మధ్య వ్యక్తిగత గొడవలు ఉన్నాయన్నారు. ఈనేపథ్యంలో ఇటీవల రెండు కుటుంబాల వారు గొడవలు పడ్డారన్నారు. అయితే ఇదంతా టీడీపీ నాయకులు అంగన్వాడీ హెల్పర్ పోస్టు కోసం చేశారని.. ఓ దినపత్రికలో కథనం వండి వార్చారన్నారు. పైగా దీనిని మహిళపై జరిగిన దాడిగా ఎలా చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి దానిని ఎమ్మెల్యే పరిటాల సునీత, ఆమె కుమారుడు శ్రీరామ్ కు అంటగడుతూ దుష్ప్రచారం చేయడం పరిపాటిగా మారిందన్నారు. గతంలో కూడా ఏడుగుర్రాలపల్లిలో ఒక దళిత బాలికపై దారుణం జరిగితే.. దానిని కూడా పరిటాల సునీత వర్గీయులంటూ విష ప్రచారం చేశారన్నారు. ఆ బాలిక కుటుంబంపై గత వైసీపీ ప్రభుత్వం నుంచే దాడి జరిగిందన్నారు. దీనిని కప్పిపుచ్చుకునేందుకు పరిటాల కుటుంబం పై దుష్ప్రచారం చేశారన్నారు. ఈ కేసులో పోలీసులు నిందితులందర్నీ అరెస్ట్ చేశారన్నారు. అలాగే పాపిరెడ్డిపల్లిలో జరిగిన సంఘటనను కూడా తమ రాజకీయాలకు వాడుకుంటూ పైశాచిక ఆనందం పొందారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఎన్ని అరాచకాలు జరిగాయో అందరికీ తెలుసన్నారు. చిన్న మాట మాట్లాడినా.. లేదా చేయని వాటికి కూడా బీసీలు, ఎస్సీలపై దాడులు చేశారని.. అక్రమ కేసులు పెట్టించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా పార్టీలతో సంబంధం లేకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రకాష్ రెడ్డి సోదరులు గత ఐదేళ్లలో చేసిన దుర్మార్గాలను ప్రజలెవరు మర్చిపోలేదన్నారు. ప్రతి చిన్న విషయానికి పరిటాల కుటుంబాన్ని బాధ్యుల్ని చేస్తూ ప్రకాష్ రెడ్డి అతని బ్యాచ్, చేస్తున్న విష ప్రచారాలను ఇప్పటికైనా మానుకోవాలని.. లేకుండా మీకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు..

# డిసెంబర్ 10వ తేదీన సీపీఐ వందేళ్ల వేడుక

**శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపు**
**జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : చారిత్రాత్మక ఉద్యమాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ వేడుక డిసెంబర్ 10న అనంతపురంలోని లలిత కళాపరిషత్ లో నిర్వహించనున్నట్లు, శతాబ్ది ఉత్సవాలకు కమ్యూనిస్టు నాయకులు, ప్రజా సంఘాలు నేతలు హాజరై విజయవంతం చేయాలని సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు బి. కేశవరెడ్డి, మహిళ సమైక్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి కావడంతో పోరాట యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మానం చేయనున్నట్లు చెప్పారు. శతాబ్ది వేడుకలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గంలో దాదాపు 49 మంది కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసిన ఆణిముత్యాల కుటుంబాలను గుర్తించినట్లు తెలిపారు. అనంతపురంలోని లలిత కళాపరిషత్తులో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెన్న రాయుడు, సుల్తాన్, గన్నే మల్లేష్, పురిడి తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం అధికారుల

# నిర్లక్ష్యంతో ప్రింటర్ చోరీ



కంబదూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఒంటారెడ్డిపల్లి గ్రామంలో నాలుగవ సచివాలయం ప్రింటర్ చోరీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సచివాలయ అధికారులు నిర్లక్ష్యంతో చోరీ వ్యవహారం జరిగినట్లు ప్రజలు వాపోతున్నారు. ప్రతి దినం సచివాలయాలకు అధికారులు సకాలంలో రాక, వారానికి రెండు రోజులు మాత్రమే సచివాలయాలకు హాజరై, బాధ్యత రహితంగా పనిచేయాల్సిన అధికారులే నిర్లక్ష్యం వహిస్తే ఇలాంటి చోరీలు ఎన్నో జరుగుతాయని ప్రజలు వాపోతున్నారు. గవర్నమెంట్ వస్తువులకు బాధ్యత వహించిన అధికారులు నిర్లక్ష్యంతో ప్రజలకు సేవలందించే ప్రింటర్లు తదితర మిషన్లు స్టోరీ కావడం తో అధికారులపై పలు అనుమానాలు వ్యక్త%ీ% అవుతున్నాయి. ఏడు రోజుల క్రితం సచివాలయంలో ప్రింటర్ చోరీ అయిన అధికారులు గమనించలేక నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసమని ప్రజలు సచివాల సిబ్బందిపై మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నిర్లక్ష్యం వహించిన అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టి, ప్రజలకు సచివాలయంలో సకాలంలో సేవలు అందించాలని గ్రామ విజ్ఞప్తి చేస్తున్నారు.

# తుమ్మల వాసులకు రైల్వే అండర్ బ్రిడ్జి కష్టాలు

## అండర్ బ్రిడ్జి కింద నీళ్లు తొలగించండి



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ మండల పరిధిలోని తుమ్మల గ్రామం పరిధిలోని రైల్వే లెవెల్ క్రాసింగ్ 7 (ఎల్సి 7) దగ్గర నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిలో దాదాపు 15 అడుగుల మేర నీళ్లు నిలబడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 100 ఎకరాల వరి పొలం కు వెళ్లాలంటే రైతులు నీటిలో వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గేదెలు, ఆవులు తదితర మేత కోసం ప్రతినిత్యం రైల్వే అండర్ బ్రిడ్జి నీటిలో వెళ్లలేక మరణిస్తున్నాయి. మేతకు వెళ్లిన గేదె నీటిలో ఈదలేక మరణించింది. రైల్వే అధికారులు నిర్లక్ష్యం వలన గేద మరణించడంతో దాదాపు లక్ష రూపాయలు నష్టం వాటిల్లిందని రైతు బాలి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపైన రైల్వే అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా చర్యలు తీసుకోలేదని తుమ్మల గ్రామ ప్రజలు వాపోతున్నారు. రైల్వే అధికారులు ఇప్పటికైనా స్పందించి లెవెల్ క్రాసింగ్ 7 (ఎల్ సి 7) నీరు నిలవకుండా చిత్రావతి నది వరకు కాలువ చేయాలని తుమ్మల గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పరిటాల శ్రీరామ్‌ను కలిసిన

# ధర్మవరం అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరాములు నుఇటీవల అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ న్యాయవాదిగా ఎంపికైన సుబ్బారావు వెంకటాపురం గ్రామానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లాయర్ సుబ్బారావు ఇరువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ధర్మవరం సీనియర్ అండ్ జూనియర్ కోర్టు నందు ఏ జి పి (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) గా ఎంపీ. సుబ్బారావు నియమితులయ్యారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు. గత 26 సంవత్సరాలు నుంచి ధర్మవరం కోర్టు నందు న్యాయవాదిగా సివిల్, క్రిమినల్ కేసుల నందు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయుచున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అబ్దుల్ సాబ్, ప్రసాద్, బాబు, మోహన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



చెన్నేకొత్తపల్లి:(మేజర్ న్యూస్)భారతీయ సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త, విద్యావేత్త, రచయిత అయిన జ్యోతి రావు పూలే వర్ధంతిని పురస్క రించు కుని చెన్నేకొత్తపల్లిలోని గ్రంథా లయం లో శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. గ్రంథాలయ అధికారి జయరాం పాఠకులతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జయరాం మాట్లాడుతూ, ప్రజలందరి సమానత్వం కోసం 'సత్యశోధక్ సమాజ్' అనే సంఘాన్ని స్థాపించిన పూలే సమాజాన్ని ప్రభావితం చేసిన మహావ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్వామి, నాని స్వామి, లింగా రెడ్డి, ఓబులేసు, జయకుమార్, నరసింహులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు గురుకులంలో పూలేకు ఘన నివాళి..



రామగిరి మేజర్ న్యూస్: సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త, దళిత ప్రజల ఉద్ధరణకు భారతదేశంలో తొలి బీజం వేసిన మహా నృతుడు మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేత మహాత్ముడిగా కొనియాడబడిన "మహాత్మ జ్యోతిబా పూలే" వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం రామగిరి మండలంలోని పేరూరు గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఆయనకు ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సంస్కరణలు నేటికీ ఆచరణీయం అని అందుకే ఆయన సేవలకు కృతజ్ఞతగా ఆంధ్ర ప్రదేశ్ లోని బీసీ గురుకులాలకు ఆయన పేరునే స్థాపించబడ్డాయని తెలియజేశారు.ఈ సభలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని జ్యోతిబాపూలే చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.



### ఇటుకులపల్లి గ్రామ ప్రజలకు

## దంత ఆరోగ్యంపై అవగాహన

**- ఐదవరోజు కొనసాగిన ఎస్ఎస్ బిఎన్ విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరం**

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామంలో ఎస్ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం శుక్రవారం ఐదవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా అనంతపురం చెందిన విజయా దంత ఆస్పత్రి వైద్యులు డా. రాణి సంయుక్త, సహచర దంత వైద్యులు, వైద్య సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలకు దంత ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ప్రధానంగా దంత శుభ్రత, సరైన బ్రషింగ్ పద్ధతులు, కవిటీలు, పళ్ల నొప్పి నివారణ, పిల్లల దంత రక్షణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. అనంతరం వైద్యులు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి, గ్రామ ప్రజలు వాలంటీర్లకు ఉచిత మందులు, టూత్‌పేస్ట్ , బ్రష్‌లను పంపిణీ చేశారు. దంత సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన సూచనలు, చికిత్స మార్గాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం. బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే దంత ఆరోగ్యం అత్యంత కీలకమని, గ్రామాల్లో ఇలాంటి అవగాహన అత్యవసరమని అభిప్రాయపడ్డారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల క్రమశిక్షణ, సేవాభావాన్ని డాక్టర్ కె.పీ. వెంకటేశ్వర రావు ప్రశంసించారు. వైద్య శిబిరంపై గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 45 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## దోమలు ప్రబలకుండా ఫాగింగ్ చేయాలి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మురికి నీరు ఎక్కువగా ప్రవహిస్తూ ఉండడంతో దోమల వ్యాప్తి చెంది ప్రజలు ఆస్పత్రి పాలు అవుతున్నారని, డెంగ్యూ ,మలేరియా జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయి. వాంతులు, విరోచనాలు అవుతున్నాయని వీటిపైన అధికారులు స్పం దించి చర్యలు చేపట్టాలని ఎంపీడీవో కార్యాలయంలో ఆర్ సి పి నాయకులు నీతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ మురుగు నీటిపై బ్లీచింగ్ చెల్లించాలని, సాయంత్రం వేళ వీధుల్లో ఫాగింగ్ చేసి జ్వరాల బారి నుండి ప్రజలకు విముక్తి కల్పించాలన్నారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీ, చెరువు మరువ కాలనీ, ఎస్సీ కాలనీ, ఓడీసీ టౌన్ నందు,మందు పిచికారి, అలాగే ఫాగింగ్ చేయాలని కోరారు. అనంతరం ఎంపీడీవో కి వినతిపత్రం సమర్పించారు .ఈ కార్యక్రమంలో, పుట్టపర్తి డివిజన్ కార్యదర్శి మున్నా, ఏపీ రైతు సంఘం నాయకులు ఆకుతోట రామచంద్ర,శ్రీనివాసులు, సత్యప్ప, రమణమ్మ, రెడ్డప్ప, రాజమ్మ, వెంకటేష్, నరసింహులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్

**పలువురికి జరిమానాలు విధిస్తున్న ఎస్సై**



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఎస్సై మునీర్ అహ్మద్ కఠిన చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగానే శుక్రవారం మండలంలో ప్రధాన రహదారులపై డ్రంకన్ డ్రైవ్ చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని బ్రీత్ యంత్రం ద్వారా పరీక్షించి అటువంటి వారిపై జరిమానాలు విధిస్తున్నారు. బయట ప్రదేశాలలో మద్యం సేవించి, వాహనాలు నడిపి ప్రమాదాలు గురి చేసే వారి పట్ల కఠిన చర్యలు చేపడుతున్నామని ఎస్సై హెచ్చరించారు. కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్సై వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.






## చిన్నపిల్లల విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు..

**సీడీపీఓలు, సూపర్వైజర్లు నిత్యం పిల్లల బరువులను పర్యవేక్షించాలి.**

**పిల్లల ఎత్తు, బరువు నమోదులో తేడాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం.**

**ఐసిడిఎస్ శాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ (ఐసిడిఎస్)పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడి కార్యకర్తలు 37, సహాయకులు 81, ఇతర డిపార్టుమెంటులో ఉన్న ఖాళీలు అన్ని భర్తీ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవివై)అమలుపై సెక్టార్ మీటింగ్లను నిర్వహించి శిక్షణ ఇవ్వాలన్నారు. సప్లమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం (ఎస్.ఎన్.పి) కింద ఆలస్యం కాకుండా కోడి గుడ్లను సరఫరా చేయాలన్నారు. తాడిపత్రి, అనంతపురం అర్బన్, సింగనమల పరిధిలో నవంబర్ నెలకు సంబంధించి సరైన సమయంలో గుడ్లను సరఫరా చేయలేదని సిడిపిఓలు తెలపగా, సకాలంలో కోడిగుడ్లను సరఫరా చేస్తే బిల్లు సకాలంలో అప్లోడ్ చేయడం జరుగుతుందని, ఆలస్యం కాకుండా సరఫరా చేయాలన్నారు. ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ లో లబ్దిదారుల నమోదు ఒకేవిధంగా ఉండాలని, సీడీపీఓలు మరియు సూపర్వైజర్లు నిత్యం పిల్లల బరువులను పర్యవేక్షించాలన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లలను ఎన్ఆర్సిలో చేర్పించాలని, తల్లితండ్రులకు పిల్లల ఆరోగ్యం గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 0-5 ఏళ్లలోపు పిల్లలకు సంబంధించి తీవ్రంగా కుంగిపోయిన పిల్లలకు సంబంధించి ఈ ఏడాది ఆగస్టులో 4,650 మంది ఉండగా, సెప్టెంబర్ లో 4,934 మంది, అక్టోబర్ లో 2,531 మంది ఉన్నారని, ఆగస్టు నుంచి అక్టోబర్ లోపు ఎందుకు సంఖ్య తగ్గింది అనేది అడిగి తెలుసుకుని, ఇందులో ఏవైనా తప్పులు ఉంటే వారిపై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. సివియర్లీ స్టంటెడ్ పిల్లలపై సూపర్వైజర్ లు మానిటరింగ్ చేయాలని, అప్పుడే అంగన్వాడీ వర్కర్లు క్షేత్రస్థాయిలో సీరియస్ గా తీసుకుని పనిచేస్తారన్నారు. క్షేత్రస్థాయిలో సూపర్వైజర్లు తనిఖీలు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలకు వెళితే అక్కడ ఏవైనా తేడాలు ఉందా అనేది గమనించాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలకు సంబంధించి ఎందువల్ల సమస్య ఉంది, ఎందువల్ల పురోగతి అవుతుంది అనేది చూడాలన్నారు. ఐసిడిఎస్ పిడి, సిడీపీఓల తనిఖీలలో ఎక్కడైనా వివరాల నమోదులో తేడా వచ్చినా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు, ఎన్ని చోట్ల తేడాలు వచ్చాయి, ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు అనేది ఆరా తీసి, తప్పులు జరిగితే ఎలాంటి దాక్షిణ్యం చూపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు సంబంధించి ఎప్పటికప్పుడు ట్రాకింగ్ ఉండాలని, నెలలో రెండు మూడు సార్లు మానిటర్ చేయాలని, ఎత్తు, బరువు బుక్ లో నమోదు చేయాలన్నారు. తాను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసినప్పుడు తప్పులు ఉంటే అంగన్వాడి వర్కర్, సూపర్వైజర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని, సిడిపిఓలపై చార్జ్ మెమో నమోదు చేస్తామన్నారు. పిడి కూడా తనిఖీలలో ఎక్కడైనా తప్పులు ఉంటే సంబంధిత సిబ్బందికి మెమోలు ఇవ్వాలన్నారు. ఒక్కో పిల్లలకు ఒక్కో సమస్య ఉంటుందని, వారికి ఒక్కోరకంగా ట్రీట్ చేయాలని, వచ్చే ఆరు నెలల్లోగా సివియర్ కేసులను నిత్యం మానిటర్ చేస్తూ మీడియం స్థాయికి తీసుకురావాలన్నారు. పిల్లల ఎత్తు, బరువు మెజర్మెంట్ పక్కాగా ఉండాలన్నారు. వచ్చే రెండు మూడు నెలల్లోగా పాజిటివ్ పురోగతి కనిపించాలన్నారు. ప్రీ స్కూల్ నందు పిల్లల నమోదు తక్కువ లేకుండా అందరు హాజరు అయ్యేలా చూడాలని, సీడీపీఓలు మరియు సూపర్వైజర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. టిహెచ్ఆర్ డిస్ట్రిబ్యూషన్ లో లోటుపాట్లు లేకుండా సకాలంలో కిట్స్, మిల్క్, మరియు గుడ్లు అన్ని సరపరా చేయాలని కాంట్రాక్టర్స్ కి మరియు డిఎస్ఓని ఆదేశించారు. బాలసంజివని యాప్ మరియు పోషణ్ ట్రాకర్ అప్లికేషన్స్ లో పిల్లలకు గ్రోత్ ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ప్రాజెక్ట్ వారిగా సూపర్వైజర్స్ గత నెల రోజులుగా ఎంతమంది పిల్లలకు హోం విజిట్స్ నిర్వహించారు అని అందరిని అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల జరిగే రివ్యూ మీటింగ్ లో ఖచ్చితంగా గ్రోత్ కి సంబంధించిన డేటా తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, సిడిపివోలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే అడుగుజాడల్లో కొనసాగుతాం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు జిపిఎస్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజా సంక్షేమ సంఘం (జి పి ఎస్ ఎస్) రాష్ట్ర అధ్యక్షులు గర్మ మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ మహిళా విద్యను నేరంగా చూసిన రోజుల్లోనే మహిళలకు విద్యా ద్వారాలు తెరిచిన విప్లవకారుడు జ్యోతిరావుపూలే అన్నారు. తన సతీమణి సావిత్రి బాయిని చదివించి ఈ దేశపు మొదటి మహిళా టీచర్‌గా నిలబెట్టిన దార్శనికుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి , గిరిజన ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు యం. శ్రీనివాసులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో దూడ మృతి

**పర్యవేక్షణకు నోచుకోని అడవి శాఖ అధికారులు**



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని సూగేపల్లి గ్రామంలో రైతు ఈశ్వర్ రెడ్డి కి సంబంధించిన ఎనుము దూడపై చిరుత దాడి, ఈ దాడిలో దూడ మృతి చెందింది. తరచూ గొర్రెలపై పశువులపై చిరుత పులి దాడులు జరుగుతూ మృత్యువాత పడుతున్నాయి. బయో వందనాలు కాపరులు రైతులు ప్రజలు, వెంటనే సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేసి వన్య మృగాల నుంచి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



## క్లీన్అండ్ గ్రీన్ కార్యక్రమం

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** స్థానిక సుస్థిరాభివృద్ధి సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 9 అంశాలను ఇస్తూలక్ష్యాలను నిర్దేశించుకోవడం అందులో భాగంగా 5వ అంశమైన క్లీన్ అండ్ గ్రీన్ గ్రామాల సాధన కొరకు మండల కేంద్రంలో ఎంపీడీఓ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండల, గ్రామస్థాయి అధికారులు, గ్రామాల సర్పంచులు, స్వయం సహాయ సంఘాల సభ్యులకు క్లీన్ అండ్ గ్రీన్ గ్రామాల సాధన పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా గాండ్లపెంట గ్రామ పంచాయతీని ఎంపిక చేసి పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్ లు, గ్రీన్ గార్డులు, సిఆర్పిలు సిబ్బందితో మెగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇంటింటా తడి, చెత్త పొడి చెత్తను వేరుగా చేసి ఇవ్వాలని, భద్ర తా చర్యలు హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలా లబ్ది పొందాలి అనే విషయాలపై శిక్షణ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ సునీత, పంచాయతీ అభివృద్ధి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కూటమి నాయకులు గాల్లో తిరగడం మానేసి రైతుల హృదయాల్లోకి చూడండి

**- కూటమి ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో రైతులను మోసం చేస్తోంది.**
**- రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**
**-మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్**

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ గాల్లో తిరగకుండా, పరదాలు కట్టుకొని తిరగకుండా భూమి మీద తిరిగి రైతుల వద్దకు వస్తే రైతుల బాధలు అర్థమవుతాయని మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ వ్యాఖ్యానించారు.బుక్కరాయసముద్రం, శింగనమల, నార్పల, పుట్లూరు, యల్లనూరు, తాడిపత్రి తదితర ప్రాంతాల్లో అరటి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు గుండెకోతకు గురవుతున్నారని తెలిపారు.బుక్కరాయసముద్రం మండలం నీలారెడ్డిపల్లి, చేదల్ల గ్రామాల్లో వైస్సార్సీపీ శ్రేణులతో కలసి అరటి తోటలను మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్ మాట్లాడుతూ అరటి పంట వేసిన రైతులకు కొనుగోలుదారులే లేరు.గిట్టుబాటు ధర లేని అరటి పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట పండించిన రైతులకు దలారుల వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులు "ఏడున్నర వేలకే కొనుగోలు చేస్తాం" అని చెప్పారని, "మేమే పండిన పంటను అందిస్తాం%ొ% ఆ డబ్బులు నేరుగా రైతుల ఖాతాల్లోకి ఇవ్వండి" అని విన్నవించారు."ఢిల్లీ వాళ్లతో మాట్లాడాం%ొ% అక్కడ మాట్లాడాం%ొ%" అంటూ మాటలు కాకుండా, చేతలతో చేసి రైతుల కష్టాలను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులపై భారం మోపకుండా, ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి ఢిల్లీ మార్కెట్లో అమ్మకాలు జరిపి రైతులకు లాభం చేకూర్చారని%ొ% వారిని చూసి కూటమి నాయకులు బుద్ధి తెచ్చుకోవాలన్నారు.కూటమి ప్రభుత్వం దిక్కుమాలిన పనులు మానేసి, రైతులకు లాభాలు చేకూరే విధంగా పనిచేస్తే రైతులు మరో పంట వేసుకునే ధైర్యం వస్తుందన్నారు."రాష్ట్రంలో రైతుల బాధ విమానాల్లో తిరిగేవారికి అర్థం కాదు%ొ% రివ్యూ మీటింగ్ల్లో కూర్చునే ముఖ్యమంత్రికి అర్థం కాదు" అని విమర్శించారు. కూటమి నిర్లక్ష్యం వీడటం మానేసి%ొ% రైతుల పక్షాన నిలబడి సమస్యలను పరిష్కరించాలి. రైతుల కోసం వైఎస్ఆర్సీపీ ఎప్పుడూ అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయంపై ప్రతి ఒక్క రైతు ముందుకు రావాలని, "మీ తరఫున మేము మరోసారి పోరాటానికి సిద్ధంగా ఉన్నాం%ొ% అందరూ కలిసి రండి" అని రైతులను పిలుపునిచ్చారు.

# అమూల్ బేబీ.. నోరు జాగ్రత్త

### ఎమ్మెల్యే గురించి మాట్లాడే అర్హత నీకు లేదు
### టిడిపి నాయకులు మధు రాయల్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: అభివృద్ధి అంటే ఏంటో తెలియని అమూల్ బేబీ మేయర్ వసీం.. మా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదనీ, నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలని టిడిపి నాయకులు రాయల్ మధు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఆజాద్ నగర్ లోని తన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయనతోపాటు నాయకులు జోగి రాజేంద్ర, టిడిపి మైనారిటీ నాయకులు ఇనయతుల్లా, 40వ డివిజన్ కన్వీనర్ మహబూబ్ ఖాన్ లు ఉన్నారు. ఈ సందర్భంగా రాయల్ మధు మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వంలో మేయర్ గా నిన్ను ఎన్నిక చేసినందుకు ఆ పార్టీ అధిష్టానం సైతం అనంత వెంకట్రామిరెడ్డికి మొట్టికాయలు వేసిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. తనపై కేసులు పెట్టాలని చూసినా.. కేసులకు భయపడేది లేదన్నారు. మీ ప్రభుత్వం వస్తుందని కలలు కనడం తప్ప.. మీరు చేసేది ఏమీ లేదన్నారు. మరొకసారి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అన్ని సీట్లు టిడిపి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సలీం, కిరణ్ కుమార్ రెడ్డి, ఇమ్రాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### విజయవంతంగా ముగిసిన
# అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉపాధ్యాయుల శిక్షణ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఈ నెల 26 నుండి స్థానిక జిల్లాసైన్స్ సెంటర్ లో నిర్వహించబడుతున్న జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్యపు పాఠశాలల్లోని అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉపాధ్యాయుల మూడు రోజుల శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ శిక్షణా తరగతుల్లో జిల్లాలోని 17 అటల్ టింకరింగ్ ల్యాబ్ వున్న ప్రభుత్వ పాఠశాలలనుండి 17 మంది అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు హాజరైనారు. మొదటి రోజు శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయులతో బాటూ ప్రధానోపాధ్యాయుల కూడా పాల్గొన్నారు.అటల్ టింకరింగ్ ల్యాబ్ నిర్వహణపై, నిధుల నిర్వహణపై, ప్రాజెక్టుల తయారీపై, ల్యాబ్ మెటీరియల్ పై, వాటి వినియోగం పై సంపూర్ణ శిక్షణనిచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించవలసిన ప్రాజెక్టులను స్వయంగా ఉపాధ్యాయులచే తయారుచేయించారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ ప్రసాద్ బాబు గారు ఎంతో ఖర్చుతో ప్రభుత్వం ఏర్పాటుచేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ లు సద్వినియోగం చేసుకుని విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించాలని కోరారు. రాబోవు సైన్స్ ఫెయిర్ లలో అటల్ టింకరింగ్ ల్యాబ్ పాఠశాలలు అత్యంత ప్రతిభకనబరచాలని ఆయన సూచించారు.అదేవిధంగా ముగింపు సమావేశంలో పాల్గొన్న సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శైలజ చౌదరి అటల్ టింకరింగ్ ల్యాబ్ లు పాఠశాలలకు అదృష్టంగా భావించాలని, ప్రతి విద్యార్థి ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలని, నూతన ఆవిష్కరణల వైపు విద్యార్థులు ఆలోచించేలా చేయాలని, అదేవిధంగా రికార్డుల నిర్వహణ సక్రమంగా వుండేలా చూడాలని తెలిపారు. ముగింపు సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి మాట్లాడుతూ విద్యార్థులను నూతన ఆవిష్కరణవైపు ఎదిగేలా చేయటంలో అటల్ టింకరింగ్ ల్యాబ్ లు ఎంతో ముఖ్య భూమిక పోషిస్తాయని, ప్రతి విద్యార్థి ల్యాబ్ ను పూర్తిగా వినియోగించుకునేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు ల్యాబ్ ఇన్చార్జి లు కృషి చేయాలని, అటల్ టింకరింగ్ ల్యాబ్ వున్న పాఠశాలలో అందరూ ఉపాధ్యాయులు ల్యాబ్ ను వినియోగించి ప్రాజెక్టులు చేపట్టేలా, అటల్ టింకరింగ్ ల్యాబ్ విద్యా క్యాలెండర్ ను తప్పక పాటించేలా చూడాలని తెలిపారు.

## రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం
**మండల కన్వీనర్ కాలువ సన్నన్న**



గుమ్మగట్ట మేజర్ న్యూస్ : శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు శుక్రవారం గుమ్మగట్ట మండలం పులుకుంట గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కన్వీనర్ కాలువ సన్నన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశానికి వెన్నెముకైనా రైతన్న ఆర్థిక పురోభివృద్ధి, సమగ్ర అభి వృద్ధి, గ్రామీణ రైతాంగ ఆర్థిక రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని శుక్రవారం మండల పరిధిలోని పులుకుంట గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న తెలిపారు. ఉతాంగ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రైతుల సమస్యల పరిష్కారం, సూచనలు సలహాలు అందివ్వడానికి రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గిరి మల్లప్ప, సర్పంచ్ నాగరాజు, పై దొడ్డి రాజు, వ్యవసాయ శాఖ అధికారి, ఈరన్న, మాజీ సర్పంచ్ తిప్పేస్వామి, చెన్నప్ప, పాలయ్య వెంకటేశులు పాతయ్య శివారెడ్డి, బాలు పాండురంగ మంజునాథ పెళ్లిరోజు రవి ప్రవీణ్ టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పలువురు రైతులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు..



మడకశిర రూరల్ న్యూస్:మహాత్మ జ్యోతిరావు పూలే155 వ వర్ధంతి వేడుకల సందర్భంగా.. సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల టి.డి.పల్లి,మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు,కే,భూతన్న, ఆధ్వర్యంలో నిర్వహించి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది.ఈ సందర్భంగా కే,భూతన్న,మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడిన దీన జన బాంధవుడు, మూఢనమ్మకాలను కూకటి వేళ్ళతో తుంచి వేసిన తొలికరం సాంఘిక విప్లవకారుడిగా నిలిచిన యుగపు రుషుడు,మనమందరం ఆయన అడుగుజాడల్లో నడవాలని జ్యోతిరావు పూలే ఆశయాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి,ఎస్,హెచ్ఎం,సూర్య ప్రకాష్,సిపి, రవీంద్ర,గవ్వల రామకృష్ణ,కరణం రఘునా థరావు,సరిత, చైతన్య,ముబినా, మరియు విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన టీచర్ కు ఘన సన్మానం

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని హెచ్ డిహళ్లి తండా గ్రామం ప్రాథమిక పాఠశాలలో ఎం టి ఎస్ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన శ్రీనివాసులకు అగళి మండలం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని తెలిపారు. గురువు దీవెనల వల్లనే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు అగళి హెచ్ ఎం.ఓబులపతి,నరసాంభూది హెచ్ ఎం ఆజాద్,అగళి హిందీ టీచర్ షబ్బీర్, అగళి కేజీబీవీ ఎస్ఓ నాగరత్నమ్మ, ఎం టి ఎస్ ఉపాధ్యాయులు కాంతరాజు, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెత్తతో సంపద తయారీ సక్రమంగా చేపట్టాలి

## జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తడి చెత్త, పొడి చెత్త నుంచి ఎరువుల తయారీ సక్రమంగా చేపట్టాలని, చెత్తతో సంపద తయారీ కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు తెలిపారు. శుక్రవారం ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటి పన్నుల లబ్ధిదారుల ఇళ్లకు మొబైల్ నెం, ఆధార్ మ్యాపింగ్ వివరాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ అభివృద్దే లక్ష్యంగా దుకాణాల యజమానుల నుంచి బాడుగులు వసూలు చేయాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాబ్ కలిసి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. ఒక్కడొక్కడే నిల్వ ఉన్న చెత్త దెబ్బలు తొలగించి అక్కడ బ్లీచింగ్ పౌడర్ వేయించారు. పాత బస్టాండ్ లో హెూటల్, చిల్లర దుకాణాల యజమానులను చెత్తను రోడ్డుపై వేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీలు లేపాక్షి, రామాంజనేయులు, మహేష్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ యం జయ ప్రకాష్ గౌడ్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# సుజ్‌లాన్-సాహస్ ఆధ్వర్యంలో డస్టబిన్, బ్లూ బ్యాగ్స్ పంపిణీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో శుక్రవారం సుజ్‌లాన్ ఫౌండేషన్ మద్దతుతో, సాహస్ సంస్థ అమలు చేస్తున్న ప్రగతి పథం ప్రాజెక్ట్ లో భాగంగా గ్రీన్ డస్ట్ బిన్ మరియు బ్లూ బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుజలాన్ సి.ఎస్.ఆర్, హెడ్ రామకృష్ణ, మాజీ సింగల్ విండో అధ్యక్షులు వెంకట్ నాయుడు, పంచాయతీ సెక్రటరీ శంకర్, పరమేష్, గ్రామ ప్రజలు, ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సాహస్ ప్రాజెక్ట్ మేనేజర్ నాగేష్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అమరేష్, సూపర్వైజర్ ఆంజనేయులు మాట్లాడుతూ డోర్ టు డోర్ ద్వారా ప్రజలకు ఇంటి వద్ద వ్యర్థాల వర్గీకరణ (తడి మరియు పొడి) ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, వ్యర్థాలను పంచాయతీ వాహనానికి అప్పగించాలని సూచించారు. తడి మరియు పొడి వ్యర్థాలను విడిగా సేకరించడం వల్ల తడి వ్యర్థాలు కంపోస్టింగ్ ద్వారా ఎరువుగా ఉపయోగపడతాయని, పొడి వ్యర్థాలు రీసైక్లింగ్ ద్వారా పునర్వినియోగం చేయవచ్చని వివరించారు. అలాగే మిశ్రమ వ్యర్థాలను ఇవ్వడం వల్ల రోడ్డు పక్కన చెత్త కుప్పలు ఏర్పడి దుర్వాసన వస్తుందన్నారు. దీంతో దోమలు, ఈగలు, ఎలుకలు వంటి కిటకాలు పెరిగి సంక్రమణ వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. పర్యావరణ కాలుష్యం మరియు భూగర్భజల కలుషితం వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు. అనంతరం నాయకులు అధికారులు ఇంటింటికి గ్రీన్ డస్టబిన్స్ మరియు బ్లూ బ్యాగ్స్ పంపిణి చేయడం జరిగింది.

# ఎంజిఎం క్రీడా మైదానంలో ఆరు సిమెంట్ కుర్చీ బల్లలు ఏర్పాటు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో ఎంజిఎం క్రీడా మైదానం నందు ఆరోగ్యం కోసం నడిచే పాదచారుల సౌకార్యార్థం వారు కూర్చొని సేద తీరేందుకు గాను ఆరు సిమెంట్ కుర్చీ బల్లలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున హాజరై నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంట్ కుర్చీ బల్లలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కళ్యాణ్ కుమార్, సెక్రెటరీ శ్రీధర్ గౌడ్, దాతలు పవిత్ర, నవీన్ కుమార్, నిరంజన్ కుమార్, రాఘవేంద్ర, కుమార్, శబరి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి అక్షిత్‌కు కొత్త జీవం

**మంత్రి సత్య కుమార్ యాదవ్ సహాయంతో విజయవంతంగా శస్త్రచికిత్స**

**పుట్టుకతో నిశ్చలమైన కాళ్లకు జీవం**

**మంత్రి సహకారంతో చికిత్స సఫలీకృతం**



**ముదిగుబ్బ , మేజర్ న్యూస్:** మండలంలోని గుంజే పల్లి గ్రామానికి చెందిన కణం విశ్వనాథ్ కి ఇద్దరు కవల పిల్లలు. ఇద్దరిలో ఒక బాలుడు పూర్తిగా ఆరోగ్యంగా ఉండగా, చిన్నారి అక్షిత్ పుట్టుకతోనే రెండు కాళ్లు పనిచేయని పరిస్థితిలో జన్మించాడు. పుట్టినప్పటి నుండి కాళ్లు నిశ్చ లంగా ఉండడంతో నడవలేని స్థితి నెలకొంది.కుటుంబం అనేక చోట్ల చికిత్స కోసం చేయించినా పెద్దగా మార్పు లేక, తీవ్ర నిస్సహాయ స్థితిలో జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ బాధను వివరించి, ఆశ్రయం కోసం వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ప్రత్యక్షంగా సంప్రదించారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి సత్య కుమార్ యాదవ్ హృదయ పూర్వకంగా స్పందించారు. చిన్నారి వైద్య వివరాలను స్వయంగా పరిశీలించి, వెంటనే తిరుపతి లోని బర్డ్ ప్రత్యేక వైద్యశాల వైద్యులతో మాట్లాడారు. అత్యవసర శస్త్రచికిత్స చేయించేందుకు అవసరమైన విధంగా అన్ని ఏర్పాట్లు చేయించి, బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించే చర్యలు చేపట్టారు. మంత్రి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైంది. ప్రస్తుతం చిన్నారి అక్షిత్ ఆరోగ్యంగా కోలుకుని ఇంటికి చేరుకున్నారు. పిల్ల వాడి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడు తుండటం కుటుంబానికి ఎంతో నైతిక బలం నిచ్చింది. తమ కుమారుడికి కొత్త ఆశను అందించినందుకు కృతజ్ఞతాభివందనాలు బాలుడి తల్లిదండ్రులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అత్యవసర సమయంలో మాకు సహాయం చేసి, మా పిల్లవాడికి జీవం పోశారు. మేము జీవితాంతం ఆ ఉపకారాన్ని మరువమని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం

## తెదేపా మండల అధ్యక్షులు వన్నారెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : రైతన్నలకు ఎల్లవేళలా అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని కనేకల్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వన్నారెడ్డి అన్నారు. రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కణేకల్ మండలం, పూలచెర్ల పంచాయితీ, పుల్లంపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వన్నారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని విధాల ఆదుకోవడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాములోనే రైతులకు పెద్ద పీఠ వేశామన్నారు. రైతులు పెట్టుబడి తగ్గించుకుని, దిగుబడి మరియు ఆదాయం పెంచుకునే విధంగా సలహా సూచనలు తీసుకుని, దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి మరియు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. మాట చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ కూడా రెండవ విడత లో భాగంగా రైతుల ఖాతాల్లోకి 7వేలు రూపాయలు జమ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జగదీష్, మాజీ కన్వీనర్ సుదర్శన్, లాలెప్ప, తిప్పే స్వామి, శంకర్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికి శుద్ధమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



కుందుర్పి, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరికి స్వచ్ఛమైన, శుద్ధి చేయబడిన తాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అలిమినేని సురేందర్ బాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో శుక్రవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. మండల పరిధిలోని మలయనూరు గ్రామంలో ఆరో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేదిన ఎమ్మెల్యే శుద్ధిజల తాగునీటి ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీటి అందించడమే లక్ష్యమని అందులో భాగంగా ప్రతి ఆర్వోప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. టీడీపీ నాయకులు తప్పేట్లు, డ్రమ్స్ లతో ఆయనకి ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయ కులు రాఘవేంద్రబాబు, మాజీ కోఆప్షన్ తాహిర్ సాబ్, రామ్మూర్తి నాయుడు, సంజీవ స్వామి, టిడిపి గ్రామకమిటీ కన్వీనర్ గంగాధర, అనిల్ కుమార్, శ్రీధర్, రామకృష్ణప్ప మహలింగ, నాగన్న, ఈరన్న రాజ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెండవ సంవత్సరం డెంటల్ మెడిసిన్‌లో డిస్టెన్షన్ హైయెస్ట్ ఫస్ట్ క్లాస్ మార్క్స్ రాష్ట్ర స్థాయిలో సాధించిన చల్లా నివేదిత చౌదరి



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గంకి చెందిన జిల్లా వినియోగ దారుల సంఘ గౌరవఅధ్యక్షులు సీనియర్ పొలిటిషన్ చల్లా రాజశేఖర్ చౌదరి మనువరాలు చల్లా నివేదిత చౌదరి రెండవ సంవత్సరం బ్యాచులర్ ఆఫ్ డెంటల్ సర్జరీ పరీక్షలో రాష్ట్ర స్థాయి 3స్థానం లో డిస్టెన్షన్ లో 92%శాతం మార్కులు రావడం సంతోషంగా ఉందని అమ్మాయికి వారి తల్లి తండ్రులు రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహిత చల్లా కిషోర్ చౌదరి, సెలిన చౌదరి, అత్త విద్యుల్లత, పెద్దనాన్నఉత్తమ జాతీయ ఉపాధ్యాయు అవార్డు గ్రహీత కిరణ్ చౌదరి, వినయ, శ్రేయోభిలాషులు జెర్నలిస్ట్ లింగప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ మల్లికార్జున, ఓబుళరాజు, రోజ్లీ, మురళి, నారాయణ, మల్లి, ప్రో ఇన్ లైన్ జిమ్ కోఆర్డినేటర్ నవీన్ నిశ్చల్, పాస్టర్ డి, ఎన్, పాల్, ఇసయ్య, స్వరూప్, అర్ధర్, జోసెఫ్ కిశోర్, ప్రవల్లిక, డాక్టర్ స్మైలీ హర్షిణి, చల్లా హేమంత్ చౌదరి, నిహారిక చౌదరి, ఇన్ఫినిటీ చైర్మన్ బద్దెనాయక్, ఇన్ఫిన్స్ చైర్మన్ విజయ్ కిషోర్ బాబ్జి, వన్నూరు స్వామి తదితరులు కేక్, పూతరేకులు తినిపించారు. అమ్మాయికి అభినందనలు తెలిపారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పండించిన పంటలకు సరైన ధరలు లేక అతివృష్టి అనావృష్టిలతో సరిగ్గా పంటలు పండక, రైతులు ఎన్నో అవస్థలు పడుతున్న వారిని ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ పేర్కొన్నారు. గుంతకల్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడంలో ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించలేని దౌర్భాగ్య పరిస్థితులో ప్రభుత్వాలు ఉన్నాయని మండిపడ్డారు. రైతులకు ఏదో కొద్దిగా సహాయం చేసి ఎన్నో ఆర్భాటాలు చేస్తున్నాయి తప్ప అనుకున్నది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్న మీకోసం కోసం నాయకులు రైతుల వద్దకు వెళుతుంటే రైతుల నుంచి అనేక విమర్శలు వస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతుల కష్టాలు తెలుసుకొని వారిని పూర్తిగా ఆదుకోవాలని లేని పక్షంలో రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోవిందు, ఏఐటియుసి జిల్లా నాయకులు మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటియుసి నాయకులు ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో అరటి తోటలను సందర్శించిన అధికారులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగవరం గ్రామంలోని అరటి ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ పై ధనుంజయ, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏపీఎంఐపి కృష్ణ తేజ, ఉద్యాన అధికారి గంగవరం గ్రామాలలో అరటి మొదటి మరియు రెండవ పంట కోత జరుగుతున్న తోటలను సందర్శించారు. అరటిపంట ప్రస్తుతం కిలో 5 నుంచి రూ.6లు కొనుగోలు చేస్తున్నారు కానీ అరటి క్వాలిటీతో ఉన్నట్లయితే 8 నుంచి 11 రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నట్లు రైతులకు తెలిపారు. మరియు బనానా క్వాలిటీ ఇంప్రూవ్మెంట్, ప్లాంట్ ప్రొటెక్షన్ మెజర్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి సిగటక ఆకుమచ్చ తెగులు పై రైతులకు సూచనలు ఇచ్చారు. తెగులు ప్రారంభ దశలో పసుపు మచ్చలు ఏర్పడి తర్వాత బూడిద గోధుమ రంగుకు మారి ఆకులు ఎండిపోతాయని వివరించారు. ఇది సోకకుండా ఉండాలంటే తోటలో కలుపు మొక్కలను తొలగించడమే కాకుండా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని. తెగులు వ్యాప్తి మొదలైనప్పుడు మొదటి పిచికారి ప్రొపికొనజోల్ వన్ ఎం.ఎల్ లీటర్ నీటికి, రెండవ పిచికారి కార్బెండాజిమ్ మ్యాంకోజెబ్ 1గ్రా / లీ నీటికి, మూడవ పిచికారీ ప్రొపికొనాజోల్ ం మ్యాంకోజెబ్ మిశ్రమం 1.4 గ్రా /లీటర్ నీటికి, ఐదవ పిచికారీ పైరాక్లోస్ట్రోబిన్ 133 ం ఎపోనికొనజోల్ 50 ఎస్.సీ ం మినరల్ ఆయిల్ పిచికారి చేయవలసింది రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ఆర్ఎస్కె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా

## కోటి సంతకాల సేకరణ

### పంచాయతీరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : ఎన్డీఏ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీపరం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కోటి సంతకాల సేకరణ చేపడుతున్నట్లు పంచాయతీరాజ్ విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిసర్దురు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కనేకల్ మండలం బిదుర కొంతం గరుడవేడు గ్రామము నందు రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాలు మేరకు శుక్రవారం రచ్చబండ కార్యక్రమం కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని పండించిన పంటలకు సరియైన గిట్టుబాటు ధరలు అందించలేకపోతున్నారని 50 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఇస్తానని కానీ ఇప్పటివరకు ఇవ్వలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, బీసీ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు హల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మృతి

### నివాళులర్పించిన ఉమామహేశ్వర నాయుడు



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలంలోని మర్రిమాకులపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాపు రామకృష్ణారెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుద్దెళ్ళ నాగరాజు, సర్పంచ్ బాపూజీ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్తి, బంగారు గిరి ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందప్ప, పైడి పాటి రాము, బోయ చిన్న ఈరప్ప,గొల్ల శంకరప్ప, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

### మహాత్మ జ్యోతిరావు పూలే సిద్ధాంతాలు, ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### బిఎస్పి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు పిలుపు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే 135వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం శాఖ అధ్యక్షులు చౌలూరు రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట వడ్డే నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమాజంలో సామాజిక రుగ్మతలను పోగొట్టడానికి తన జీవితాంతం పులే, సావిత్రిబాయి పూలే పుణ్య దంపతులు అనేక సామాజిక ఉద్యమాలు చేసి నేటి సమాజానికి ఎంతో ఆదర్శంగా నిలిచారని సత్యశోధక్ సమాజ్ అనే సంస్థ స్థాపించి పెద్ద ఉద్యమం నడిపారని మహాత్మ జ్యోతిరావు పూలే సిద్ధాంతాలు ఆశయాలు ప్రజల్లోకి బిఎస్పి కార్యకర్తలు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. జ్యోతి రావు పూలే వర్ధంతిలో బీసీలకు స్థానిక సంస్థలలో 50% రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలని కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గత ఎన్నికలలో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పిస్తామని చంద్రబాబు నాయుడు మాట ఇచ్చి ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల ప్రస్తావనే లేదన్నారు. బిఎస్పి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించేవరకు కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. అనంతరం బెంగళూరు రోడ్ సూగూరులో మహాత్మ జ్యోతిరావు, బాబాసాహేబ్ డా బిఆర్ అంబేద్కర్ విగ్రహా లకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు నాగరాజు, ఎం ఎఫ్ ఎస్ రవి, ఆర్ఎస్పి నాయకులు శ్రీనివాసులు, బీఎస్పీ నాయకులు పెన్నయ్య, ఎస్ఆర్ పల్లి శ్రీనివాసులు, మౌలాలి, చిరంజీవి, నరసింహప్ప, స్టూడియో గంగాధర్ కొం డప్ప, కిరణ్, రాముడు, గంగాధరప్ప, రామాంజనప్ప తదితరులు పాల్గొన్నారు.



## కుక్కలు కరిచి మనుషుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

### మాట్లాడటానికి సరైన మైకులు కూడా కొనలేరా?

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : పెద్దలు చిన్నపిల్లలు అని తేడా లేకుండా ఎంతో మందిని కుక్కలు కరవడంతో ప్రాణాలు పోతున్న పట్టించుకోరా, చెప్పిన సమస్యలు ఎలాగో పరిష్కరించరు, కనీసం సమస్యలు విన్నవించడానికి అయినా సరైన మైకులు కూడా కొనలేరా అని కొందరు కౌన్సిలర్లు మండిపడ్డారు. గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ భవాని అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొందరు కౌన్సిలర్లు సమస్యలపై గలమెత్తారు. కుక్కల సమస్యను పరిష్కరించాలని ప్రతి కౌన్సిల్ సమావేశంలో విన్నవిస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎక్కడ చూసినా చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకు పోతుందని ఎటు చూసినా మురికి కాలువలు నిండుకొని దుర్వాసనతో వెదజల్లుతున్నాయని ఎక్కడికెళ్లిన ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కసాపురం పోలీస్ స్టేషన్ కు ఎదురుగా ఉన్నటువంటి రోడ్డు, శంకరనంద డిగ్రీ కాలేజ్ రోడ్డు 33అడుగులు ఉండటంతో దాని పక్కల ఎంతోమంది ఇంటి నిర్మాణాలు చేపట్టారని ప్రస్తుతం దానిని 80 అడుగుల రోడ్డు చేయాలని అధికారులు చెబుతున్నారని దానిని 33 అడుగుల విధంగానే కొనసాగించాలని కోరారు. డ్రైనేజీ క్లీనింగ్ కొరకు ఉన్నటువంటి కార్మికులు ఎక్కువమంది ఉన్న తక్కువగా ఉన్నట్లు చెబుతున్నారని మిగిలిన వారి జీతాలు ఎవరికీ తెలియకుండా అధికారులు సంబంధిత కాంట్రాక్టర్లు కుమ్మక్కై తీసుకుంటున్నట్లు, ఎప్పుడు చూసినా కార్మికుల కొరత ఉందని సాకులు చెబుతూ తప్పించుకుంటున్నట్లు మండిపడ్డారు. నెలకు ఒకసారి జరిగే సమావేశంలో సమస్యల గురించి మాట్లాడటానికి సరైన మైకులు కూడా లేవని అవి కూడా కొనలేని దౌర్భాగ్య పరిస్థితులలో మునిసిపల్ అధికారులు ఉన్నారని ధ్వజమెత్తారు. మైకుల సరిగ్గా పనిచేయక పోవడంతో కొందరు అధికారులు కౌన్సిలర్లు మైకులు లేకుండా మాట్లాడారు. ఇదిలా ఉండగా మైకులు సరిగ్గా పనిచేయకపోవడంతో పని చేస్తున్నవి కొన్ని అందివ్వడానికి మున్సిపల్ సిబ్బంది అటు ఇటు తిరుగుతూ నానా అవస్థలు పడ్డారు.





## తారురోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న శాసనసభ్యులు

### ఎమ్మెల్యేను పూలవర్షంతో స్వాగతించిన జంబగుంపుల ప్రజలు

కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం నుండి జంబగంపల పంచాయతీ కొలిమి పాలెం వరకు వేసిన నూతన తారు రోడ్డును కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలి శుక్రవారం ప్రారంభించారు. శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడితో కలిసి తారురోడ్డు ప్రారంభించిన అనంతరం పలువురు మాట్లాడుతూ పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రజలందరికీ ఇబ్బందులు లేకుండా వారి సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కుందుర్పి మండలం చాలా ఏళ్లుగా రహదారుల నిర్మాణాలు జరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. ప్రధానంగా జంబగుంపల పంచాయతీ ప్రజలు మండల కేంద్రం చేరుకోవాలంటే పగటిపూటే చుక్కలు కనిపించేవి. ఎన్నికల సమయంలో గ్రామాల్లో పర్యటించినప్పుడు వీటన్నింటిని గుర్తించి అమిలినేని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామానికి తారురోడ్డు వేయిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఒకనెల రోజుల్లోనే 2.00 కోట్లు నాబార్డ్ నిధులతో అరు కిలోమీటర్లు కుందుర్పి- కొలిమిపాళ్యం వరకు తారురోడ్డు పూర్తిచేసి ఇచ్చినమాట నిలబెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ధనంజయ, మాజీ వైస్ఎంపీపీ రవి, ఎస్సీ సెల్ కన్వీనర్ హనుమంతనాయుడు, డీలర్ల సంఘం నాయకులు గిడ్డప్ప, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు లింగయ్య, సింగల్ విండో డైరెక్టర్ గోవిందు, ఓబుళపతి వన్నూరప్ప, బసవరాజు చిన్నరాయప్ప, సురేష్, రాజు అనేక మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

### రైతులు ఆందోళన చెందకండి

### చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్

కనేకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రైతులకు పెద్దపీట వేస్తుందని రైతులు ఎవరు ఆ ధైర్య పడవద్దని చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందిస్తామని శ్రీ చికనేశ్వర వడియార్ చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ అన్నారు. కనేకల్ గంగలాపురం రహదారిలో హెచ్ ఎల్ సి వంతెన గత రెండు రోజుల క్రితం ఒకపక్క వాళ్ళు కూలిపోవడంతో ఆ బ్రిడ్జిని నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు పంటలు పండించుకోవడానికి ఏమాత్రం ఇబ్బంది కలుగకుండా చివరి ఆయకట్టుకు కూడా నీరు అందేలా కాల్వ శ్రీనివాసులు ఆదేశాలు మేరకు పనిచేస్తామని ఆయన తెలిపారు. రైతులంటే నేను తెలుగుదేశం పార్టీకి స్థానిక శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులకి ఎనలేని ప్రేమ ఉందన్నారు. రైతులు పుష్కలంగా పంటలు పండించేందుకు కాలువ శ్రీనివాసులు శాయశక్తుల పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, హెచ్ ఎల్ సి లస్కర్ నాగప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు తిప్పేస్వామి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





## బ్రహ్మసముద్రం బాలికల గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : దంత వైద్యాధికారి డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దంత వైద్యాధికారి డాక్టర్ సతీష్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం లేచిన వెంటనే మరియు రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా దంత ధావనం చేయాలని, భోజనం చేసిన తర్వాత నోటిలో నీళ్లు పుక్కిలించాలని తెలిపారు. అదే విధంగా కూల్ డ్రింకులు లాంటి చల్లటి పదార్థాలు పల్లకి అతుక్కుపోయే చాక్లెట్లు లాంటి తీపి పదార్థాలు తినకూడదని, ఐఎస్ఐ గుర్తింపు పొందిన టూత్ పేస్ట్ తో పళ్ళు తోమి శుభ్రపరచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా దంత ధారణం ఏవిధంగా చేయాలో ప్రదర్శించి చూపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, సూపర్వైజర్ రామలక్ష్మి, ఫార్మసీ ఆఫీసర్ మహేష్, ఇన్చార్జి ప్రిన్సిపల్ మంజుల, ఏఎన్ఎం రామలక్ష్మి, ఆశా వర్కర్లు రామలక్ష్మమ్మ, ప్రేమక్క విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు రైతన్న మీకోసం కార్యక్రమం ...

### హాజరుకానున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు.



గుమ్మగట్ట మేజర్ న్యూస్: రైతాం గాన్ని ఆర్థిక అభివృద్ధిలో దేశంలోనే ముందంజలో ఉండాలన్న దుఢ సంకల్పంతో ఎన్డీఏ ప్రభుత్వం లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్న ఆశయాలకు సాధనంగా, రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మగట్ట మండలంలో దేవ రెడ్డి పల్లి గ్రామంలో రైతన్నల కోసం కార్యక్రమం శనివారం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రభుత్వం కాలువ శ్రీనివాసులు హాజరుకానునట్లు మండల కన్వీనర్ కాలువ కాలువ సన్నన్న ఒక ప్రకటనలో తెలిపారు. కావున రైతులు మహిళలు సంక్షేమాన్ని పొందుతున్న లబ్ధిదారులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. శనివారం ఉదయం 10:30ని,లకు గుమ్మగట్ట మండలం దేవరెడ్డి పల్లి గ్రామంలో రైతన్న మీకోసం అను కార్యక్రమానికి రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పాల్గొంటున్నారు కావున మండల నాయకులు తాజా మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబెర్లు, అనుబంధ కమిటీ సభ్యులు రైతులు పాల్గొనాలని మనవి చేస్తున్నాము.

## ఆచార్య శేష మహేశ్వరమ్మకు జాతీయ అవార్డు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆచార్య శేష మహేశ్వరమ్మ ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, షయెస్టా ఆక్తర్ మెమోరియల్ నేషనల్ అవార్డు ఫర్ ఇంజినీరింగ్ కాలేజ్ బెస్ట్ ఉమెన్ టీచర్ 2025 కు ఎంపికయ్యారు. ఈ పురస్కారం 55వ ఐ ఎస్ టి ఈ జాతీయ వార్షిక అధ్యాపక సదస్సు సందర్భంగా ప్రదానం చేయబడుతుంది. అవార్డు ప్రదానోత్సవం పుదుచ్చేరి లోని శ్రీ మనకుల వినాయకర్ ఇంజినీరింగ్ కాలేజ్ లో జరుగనున్న ఐ ఎస్ టి ఈ వార్షిక సదస్సు ప్రారంభ సమారంభంలో నిర్వహించబడుతుంది. ఈ గుర్తింపు నా వృత్తి ప్రయాణంలో ఒక గొప్ప గౌరవం మరియు వినమ్రతను కలిగించే మైలురాయి. నాకు ఎప్పటికప్పుడు అండగా నిలిచిన విశ్వవిద్యాలయ పరిపాలకులు, శ్రేయోభిలాషులు, గురువులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ నిరంతర సహకారం, ప్రోత్సాహం, ఆశీర్వాదాలతోనే ఈ అవార్డును అందుకోగలుగుతున్నాను. ఈ అవార్డు నాకు వచ్చినందుకు ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు గారు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. క్రిష్ణయ్యా, ఓ ఎస్ డి ఆచార్య. ఎన్.దేవన్న మూడు కళాశాలల ప్రిన్సిపల్స్అభినందనలు తెలిపారు.

# ఆసుపత్రిలో కంపు కంపు

### ఇన్ఫెక్షన్లకు నిలయంగా పలు విభాగాలు

### ఎప్పటికప్పుడు శుభ్రం చేయని వైనం

### పట్టించుకోని అధికార యంత్రాంగం

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కంపు కంపు వ్యవహారం రోగుల పాలిట శాపంగా మారింది. ఆయా విభాగాలను ఎప్పటికప్పుడు అత్యంత పరిశుభ్రంగా ఉంచాల్సిన కనీస బాధ్యతను సదరు పారిశుద్ధ్య కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో ఆయా విభాగాలు పూర్తిగా అపరిశుభ్రతకు నిలయంగా మారాయి. అత్యవసర వైద్య విభాగానికి సంబంధించి నిత్యం రోగుల రక్తం ఇంజక్షన్ల వ్యర్థాలు ఇతర బయో మెడికల్ వ్యర్థాలతో అత్యంత ఘోరంగా తయారయ్యాయి. వాటిని ఎప్పటికప్పుడు శుద్ధి చేయాల్సిన సదరు పారిశుద్ధ్య కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. దీనికి తోడు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. ఆసుపత్రి ప్రాంగణంలో స్థానికంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సిన సదరు అధికారులు కేవలం నామమాత్రపు విధులతో ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు



వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల చోటు చేసుకుంటున్నా అనేక వ్యవహారాలతో రోగులకు బాధలు మాత్రం తప్పడం లేదు. వారి అనైతిక వ్యవహారం వల్ల రోగులకు కొత్త కొత్త రోగాలు సంక్రమించే ప్రమాదం ఏర్పడిందని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటేనే రోగులు భయపడే పరిస్థితికి దిగజార్చారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత కీలకమైన వ్యవహారం పారిశుధ్య వ్యవహారం కానీ ఇక్కడ పారిశుద్ధ్యం అటక ఎక్కిందనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తుండడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి దాపురించిందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా తమ నిర్లక్ష్యాన్ని వీడి అధికారులు తగిన చొరవ చూపాలని కోరుతున్నారు.

### జ్యోతిబా పూలే ఆశయాలకనుగుణంగా

# కూటమి పాలన సాగుతోంది

### మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి కార్యక్రమంలో అర్బన్ టీడీపీ నేతలు

### అర్బన్ టీడీపీ కార్యాలయంలో పూలే వర్ధంతి కార్యక్రమం

### ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నేతలు

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు పూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమంతో పాటు మహిళలకు విద్య అందాలని పరితపించిన మహానీయుడు జ్యోతిబా పూలే అన్నారు. అప్పటి సామాజిక రుగ్మతులకు వ్యతిరేకంగా పూలే పోరాడారన్నారు. తన సతీమణిని సాయిత్రి బాయిని చదివించి.. బాలికా విద్యను ప్రోత్సహించారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు, స్త్రీలకు సమాన హక్కులు ఉండాలని కృషి చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలనలో మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్య



విషయంలో అనేక సంస్కరణలు తీసుకోచ్చిందన్నారు. మహిళలకు ప్రత్యేకించి అనేక ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, బిసి కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కడియాల కొండన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి బీసీ సంఘం నాయకుడు జోగి రాజేంద్ర, వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణిరవి వాల్మీకి, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిడిపి నెట్టెం బాలకృష్ణ, మణికంఠ బాబు, నాయకులు వడ్డే భవాని, శ్రీనివాస్ గౌడ్, దాడి రమేష్, సురేష్, రియాజ్, శివ, కరణం ప్రతాప్ టిడిపి బీసీ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రాయలసీమ మహాకవిసమ్మేళనం

# జయప్రదం చేద్దాం..

### గోడపత్రికల ఆవిష్కరణ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాయలసీమ సాంస్కృతికోద్యమంలో భాగంగా రాయలసీమలోని ప్రసిద్ధ ప్రదేశాలపై నిర్వహిస్తున్న తొమ్మిదవ రాయలసీమ కవిసమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కవిసమ్మేళనం సమన్వయకర్త, కేంద్రసాహిత్య అకాడెమీ యువపురస్కార గ్రహీత డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి కోరారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో డల్లాస్ ఏరియా రాయలసీమ అసోషియేషన్ సౌజన్యంతో 30 వ తేది ఆదివారం ఉదయం తొమ్మిదిన్నరకు జిల్లా పరిషత్ ప్రాంగణంలోని డి.పి.ఆర్.సి హాల్ లో ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కవిసమ్మేళనంలో 180 రాయలసీమ ప్రసిద్ధ ప్రదేశాలపై వివిధ రాష్ట్రాలనుండి హాజరవుతున్న కవులు



కవితాగానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో అతిథిగా మాజీ వైస్ ఛాన్సలర్ కాడా రామకృష్ణారెడ్డిలి పాల్గొన్నారు. నేటి తరానికి ఈ నేల చరిత్ర, సంస్కృతిపై అవగాహనకు ఈ కవిసమ్మేళన కార్యక్రమం ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. సాహిత్యకారులు, భాషాభిమానులు, రాయలసీమ అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ మనోహర్ రెడ్డి, ఆచార్యులు రవింద్రారెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, నారాయణ రెడ్డి, వేమన పౌండేషన్ కృష్ణారెడ్డి, రైతు సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సాధికారత కోసం ఉద్యమించిన

# గొప్ప వ్యక్తి జ్యోతిబా పూలే

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సాధికారత కోసం ఉద్యమించిన గొప్ప వ్యక్తి జ్యోతిబా పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉన్న ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు ఎంతో పాటుపడిన మహనీయ వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని, మహిళా విద్య కోసం, సాధికారత కోసం ఉద్యమించిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఎస్ఆర్



నాగభూషణం, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా సెక్రటరీ కోటి రామాంజి, జిల్లా బీసీ విద్యార్థి అధ్యక్షుడు కేశవ్ కుమార్, విద్యార్థి నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, గురు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి-ఎస్టీయు

### 12వ వేతన సవరణ కమిటీ వెంటనే వేయాలి

గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :శుక్రవారం గుమ్మగట్ట మండలం పాఠశాలల యందు ఎస్ టి యు సభ్యత్వ నమోదు- సమస్యల సేకరణ కార్యక్రమం చేయడం జరిగినది ఈ సందర్భంగా ఎస్టీ సమస్యల సేకరణ కార్యక్రమం చేయడం జరిగినది ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్ టి యు) జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ మే లో బదిలీ అయినటువంటి ఉపాధ్యాయులను రిలీవర్ తో సంబంధం లేకుండా వెంటనే రిలీవ్ చేయాలి, గుమ్మగట్ట మండలంలోని 2025 డీఎస్సీ టీచర్లకు సాంకేతిక సమస్యలను పరిష్కరించి జీతాలను వెంటనే చెల్లించాలి. ఎస్ ఎస్ సి వందరోజుల కార్యక్రమం నందు సెలవు రోజులు మినహాయించాలి, సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలి, కేజీబీవీ లలో పని చేస్తున్న వారికి మినిమం టైమ్ స్కేల్ వర్తింప చేయాలని ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. అలాగే కేజీబీవీ లలో బైపిసి గ్రూపు ఉన్న చోట ఇంటర్ వారికి తెలుగు, ఇంగ్లీష్ బోధనకు సి ఆర్ టి లను బోధనకు ఉపయోగిస్తున్నారు. ఇది అన్యాయం. తెలుగు,ఇంగ్లీష్ బోధనకు పిజిటి లను ఉపయోగించాలి. తప్పకుండా



తెలుగు,ఇంగ్లీష్ బోధనకు పి జి టి లను శాంక్షన్ చేయాలి. పి ఆర్ సి ప్రకటనకు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో తక్షణమే ఐర్ 30శాతం ప్రకటించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్థిక శెలవుల నగదు బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది.గత సంవత్సరం పదవ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సి సి ఎల్ లు మంజూరు చేయాలి. గత సంవత్సరం పదవ తరగతి స్పాట్ లో పాల్గొన్న మూడు సబ్జెక్ట్ ల వారికి ఇంతవరకు రెమ్యునరేషన్ జమ చేయలేదు.వెంటనే చెల్లించాలి.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి జి.మల్లికార్జున గుమ్మగట్ట మండల స్వస్తు నాయకులు కె. బి.చిత్రయ్య, కె చక్రప్ప జె రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మడకశిరను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడం శుభ పరిణామం.

- నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు రంగనాథప్ప.



మడకశిర, మేజర్ న్యూస్: మడకశిరను రెవెన్యూ డివిజన్ గా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు రంగనాథప్ప హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో దశాబ్దాల కలను కూటమి ప్రభుత్వం సాకారం చేసిందన్నారు.. పెనుగొండ రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి అమరాపురం, అగళి, గుడిబండ, రొళ్ళ, మడకశిర మండలాలు సుదూరంగా ఉండడంతో రెవెన్యూ సమస్యలపై ప్రజలు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని, తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేకసార్లు చంద్రబాబు దృష్టికి తీసుకొని వెళ్లడంతో వారు సానుకూలంగా స్పందించి అధికారంలోకి వచ్చిన వెంటనే మడకశిరలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు., అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలల్లోనే సీఎం చంద్రబాబు నాయుడు గుండుమల గ్రామానికి వచ్చినప్పుడు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లడంతో వారు సానుకూలంగా స్పందించి ఈ ప్రాంతానికి ఆర్డీఓ కార్యాలయం అవసరమని గుర్తించి మంజూరు చేస్తామని చెప్పి నిన్నటి రోజున మడకశిర ఆర్డీవో కార్యాలయ ఏర్పాటు కోసం ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా మడకశిర ప్రాంత ప్రజలు ఎన్నో దశాబ్దాల నుంచి నెరవేరని కల సా కారమైందన్నారు. మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు రంగనాథప్ప ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలం కరికెర గ్రామానికి జులప్ప కుమారు చంద్రప్ప (35) విధిలో నిర్వహణ భాగంగా కరికెర గ్రామం నుంచి నీలకంఠాపురం సోలార్ ప్లాంట్ సెక్యూరిటీ గార్డ్ విధుల కు 25. 11.2025 రాత్రి 7:30 బూదిపల్లి గ్రామం శ్రీవారి ట్యాంక్ వద్ద శ్రీవారి ట్యాంక్ వద్ద మార్గమధ్యం లో రోడ్డు కు అడ్డంగా కుక్క రావడం తో కుక్కల నుంచి తప్పించబోయి తన మోటార్ బైక్ అదుపు తప్పి ప్రమాదం జరిగింది తల కి బలమైన దెబ్బ తగలడం తో అక్కడ కొంతమంది ఆటో లతో ప్రభుత్వం ఆసుపత్రి తరలించారు చికిత్స నిమిత్తం చికిత్స పొందుతూ మరణించాడని చంద్రప్ప భార్య ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ రాజ్ కుళ్ళయప్ప తెలిపారు.

## శంకర్ నాయక్ నివాళులర్పించిన ధర్మ తేజ



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : బ్రహ్మసముద్రం మండల పరిధిలోని బొమ్మగానపల్లి గ్రామా నికి చెందిన టిడిపి నాయకులు శంకర్ నాయక్ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం యువ నాయకులు ధర్మతేజ శంకర్ నాయక్ స్వగ్రామం బొమ్మగానపల్లి గ్రామానికి వెళ్లి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలుబండ్ల శ్రీరాములు, పరిటాల శ్రీనివా సులు, బోయ శ్రీనివాసులు, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు సకా లంలో చెల్లించండి

### కార్యదర్శి నరేష్ కుమార్

నల్లచెరువు, మేజర్ న్యూస్ : ఇంటి పనులు సకాలం లో చెల్లించి నల్లచెరువు పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను కార్యదర్శి నరేష్ కుమార్ కోరారు. పంచాయతీలోని పలు గ్రామాల్లో ఇంటి పన్ను చెల్లింపు పై ప్రచార వాహనముల ద్వారా దండోర వేయించారు. కార్యదర్శి నరేష్ కుమార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంటి పన్ను వసూళ్లకు ప్రజల్లో అవగాహన నిమిత్తం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలు సహకరించి తమ ఇంటి పన్నును చెల్లించి పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## బీసీలను ముఖ్యమంత్రి చంద్రబాబు మోసం చేస్తున్నారు

### అంపావతిని గోవిందు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: బీసీలను ముఖ్య మంత్రి చంద్రబాబు మోసం చేస్తున్నారని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ అంపా తిని గోవిందు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భం గా పట్టణంలోని పూలే విగ్రహానికి కదిరి బిఎస్పి నాయకుల ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చిన 50% రిజర్వేషన్ హామీని అమలు చేయకుండా స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని ముందస్తు ఎన్నికలకు ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీలపై తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, 2014లో ఎన్నికల మేనిఫెస్టోలో 50% రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిప్ర సాద్, ఆదిశేషు, రామచంద్ర, గంగి నాయుడు నాయుడు, రవి, వేణుగోపాల్ , సుధాకర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే రచ్చబండ ఉద్దేశం

### అభివృద్ధిని ఓర్వలేకే వైసీపీ తప్పుడు ప్రచారం - ఎమ్మెల్యే అమిలినేని



కుందుర్పి, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆదే శాల మేరకు ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని జన్మగింపల గ్రామంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కళ్యాణదుర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యేలు సురేంద్రబాబు ప్రజలనుండి అనేక సమస్యలతో కూడిన వినతిపత్రాలు స్వీకరించారు. వీటిని అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వంకు వస్తున్న ఆదరణచూసి ఓర్వలేక కొంతమంది వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వాటిని మానుకోవాలని ఆయన హితవు పలికారు. వ్యక్తిగత లాభం కోసం స్థానిక తెలుగుదేశం పార్టీపై అసత్య ప్రచారాలు చేయడం వైసీపీ ఆపకపోతే ప్రజలే వైసిపి నాయకులకు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ జిల్లాఅధ్యక్షులు వెంకట శివుడు, టిడిపి కన్వీనర్ ధనుంజయ, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు రాఘవేంద్రబాబు, ఎస్సీ సెల్ కన్వీనర్ హనుమంత రాయుడు మాజీ కోఆప్షన్ సభ్యులు తాహిర్ బాషా, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డివారిపల్లిలో రైతన్న సేవలో

# మంచి ప్రభుత్వం

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తనకల్లు-3 రైతు సేవా కేంద్రం పరిధిలో శుక్రవారం రెడ్డివారిపల్లి గ్రామంలో "రైతన్న సేవలో మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కుంచె నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి రైతు ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం, 80 శాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తన ఉలవలను అంద జేస్తూ రైతులకు ప్రోత్సాహకాలను కల్పిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నందుకు గ్రామస్తులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పాతచామలపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం పాత చామలపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల రైతులకు పీఎం కిసాన్, అన్న దాత సుఖీభవ పథకం ద్వారా 7000 ప్రతి ఒక రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని టిడిపి నాయకులు ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అంటూ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కవితా రాణి, టిడిపి కన్వీనర్ శ్రీనివాస్, జనసేన పార్టీ కన్వీనర్ చిన్న ప్రవీణ్, గౌరీ శంకర్, విశ్వనాథ రెడ్డి, భాస్కర, శివప్ప, గౌస్ బాషా, వెంకటేష్ ,రాజా, నారాయణస్వామి, ప్రవీణ్ రెడ్డి , గంగప్ప, వినయ్ యాదవ్, రఫీ, జగదీష్ ,బాబు, వ్యవసాయ శాఖ అధికారులు విద్య, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి అధ్యక్షుడు జీఎం శేఖర్ ను సన్మానించిన బిజెపి మండల అధ్యక్షుడు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ చిలమత్తూరు మండలం అధ్యక్షులుగా బి. శ్రీనివాసులు ఇటీవల జరిగిన మండల కమిటీ సమావేశంలో నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ స్వామి ను మండల అధ్యక్షుడు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపై జిల్లా అధ్యక్షుడు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడితోపాటు మాజీ మండలాధ్యక్షుడు, బిజెపి సీనియర్ నాయకులు జి. జయచంద్ర ,టి. శ్రీనివాసులు, హసీనాబేగం, అజ్మతుల్లా, నాగరాజు, చౌలూరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మడకశిర డివిజన్ ఏర్పాటుతో ఎన్నో దశాబ్దాల కల సాకారం





**-సింగల్ విండో అధ్యక్షుడు గణేష్**

అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణం నందు మడకశిర డివిజనల్ ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం పై మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్, రెవెన్యూ శాఖ మంత్రి అనగానీ సత్యప్రసాద్ ల చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 2022 సం, ఫిబ్రవరి 22 నుంచి మూడు రోజులు మడకశిర ప్రాంత రైతులతో కలిసి ర్యాలీలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అంటూ కొనియాడారు. అలానే ఈ ప్రాంతం నుంచి ఎన్నికై రెవెన్యూ మంత్రిగా పనిచేసిన కూడా మడకశిర డివిజన్ మంజూరు చేయలేక పోయారు. వైసిపి ప్రభుత్వంలో మూడు రోజులు ప్రజలు ధర్నాలు నిరసన ర్యాలీలు చేసిన కనికరించని జగన్మోహన్ రెడ్డి. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారాలోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు మన నియోజకవర్గ డాష్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే అయినటువంటి ఎమ్మెస్ రాజు మరియు ప్రజల కోసం ఈ నియోజకవర్గ కోసం ప్రతి క్షణం ఆలోచిస్తూ తెలుగుదేశం పార్టీని ముందుకు నడుపుతూ కృషి చేస్తున్న మన గుండుమల తిప్పేస్వామి పోరాటం ఈరోజు నెరవేరిందని పునరుద్ఘాటించారు. నిన్నటి రోజున మడకశిర కు ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు కోసం జీవో విడుదల అయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలుపుతూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు యువ నాయకులు లోకేష్ బాబు, రెవిన్యూ శాఖ మంత్రి అనగానీ సత్యప్రసాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు ప్రత్యేక కృతజ్ఞతలు మండల తెలుగుదేశం పార్టీ నాయకుల తరపున వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, నాగమనపల్లి మంజునాథ్, రఘు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, గొంచెటి కాంతరాజు, బసవన్నపల్లి శివకుమార్, చిట్టి నడుకు మహాలింగప్ప, మారుతి ప్రసాద్, బిఎస్ నాగరాజు, చెన్నప్ప, డీలర్ హనుమంతరాయ, మాజీ సర్పంచ్ హనుమంతరాయ, అరుపు సముద్రం మంజన్న, చెరువు తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బదిలీ ఎంఈఓల ఆత్మీయ సన్మాన కార్యక్రమం

**ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు**




కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల విద్యాశాఖ అధికారులుగా పని చేస్తూ బదిలీపై వెళ్లిన ఎంఈఓ1 లు ఓబుళపతి, శంకరన్నల ఘన సన్మాన కార్యక్రమం మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. స్థానిక ఫాదర్ కళ్యాణ మండపంలో మండల విద్యాశాఖ అధికారులు తిప్పేస్వామి, లక్ష్మీదేవిల అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాల హెడ్మాస్టర్లు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యక్తులు మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలుగా మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసిన ఓబుళపతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను ఇబ్బంది కలిగించకుండా ప్రభుత్వం నిర్దేశించిన పనులను సక్రమంగా పూర్తి చేయిస్తూ, సకాలంలో ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరై విద్యార్థులకు మంచి చదువులు బోధించేలా కృషి చేశారని, ఆయన బదిలీ మండల విద్యాశాఖకు బాధాకరమన్నారు. ఐన ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. అనంతరం దుశ్యాలవ, పూలమాలతో బదిలీ విద్యాశాఖ అధికారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీదేవి, తిప్పేస్వామి, ఎస్టియు రాష్ట్ర నేత కృష్ణమూర్తి, ఏపీటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీచంద్, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఈరప్ప రాధాకృష్ణం రాజు, ప్రవేట్ పాఠశాల సంఘం నాయకులు రాజు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మండలంలోని విద్యాభివృద్ధికి బదిలీ విద్యాశాఖ అధికారులు అందించిన సేవలను కొనియాడారు.%జ%ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యాలయ ఎం ఐ సి కోఆర్డినేటర్ దాదాపులి సీఆర్పీలు మోహన్ బాబు, మహేష్, నరసింహులు, అనిత, మేసింజర్ ఆంజనేయులు, భవిత సిబ్బంది వీరభద్ర, ఎర్రిస్వామి, ఎపీటీఎఫ్ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు మంజునాథ్, మైలారప్ప ఎస్టియు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు రేవన్న, వై రాజు, కేజీబీవీ ప్రత్యేక అధికారిని నిర్మల, ఎంజెపి ప్రిన్సిపల్ అరసత్ వలి మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.